Follow: @ANNTELUGU
16-05-2025
# మహా పత్రిక
ANN తెలుగు
శుక్రవారం, హైదరాబాద్ సంపుటి- 22 సంచిక- 163 పేజీలు-08 వెల-రూ.6
PUBLISHED FROM HYDERABAD | TIRUPATI REGISTERED NUMBER: APTEL/2003/09316 WWW.EPAPER.MAHAADAILY.COM




## సుప్రీంకోర్టుకు ముర్ము 14 ప్రశ్నలు

### రాష్ట్రపతి, గవర్నర్‌కు కోర్టులు గడువు ఎలా నిర్దేశిస్తాయి?

**ఢిల్లీ, మహా:** రాష్ట్రపతి ద్రౌపది ముర్ము సుప్రీం తీర్పుపై సంచలనంగా స్పందించారు. బిల్లుల విషయంలో సుప్రీంకోర్టు ఇటీవల వెలువరించిన సంచలన తీర్పుపై రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము తన స్పందన తెలిపారు. గవర్నర్‌తో పాటు రాష్ట్రపతికి సుప్రీం గడువు విధించగా రాజ్యాంగంలో అలాంటి నిబంధన లేకపోవడంతో తీర్పు ఎలా ఇచ్చిందని సర్వోన్నత న్యాయస్థానాన్ని ప్రశ్నించారు. ఈ మేరకు 14 ప్రశ్నలు అడిగారు.

మిగతా 2లో

టాప్ న్యూస్


### రైతుల ప్రాణాలంటే ప్రభుత్వానికి లెక్కలేదా?



- కొనుగోలు కేంద్రాల వద్ద రైతు చనిపోతే పరిహారమేది?
- బీఆర్ఎస్ పాలనలో సివిల్ సప్లై అవినీతిపై చర్యలేవి?
- బీజేఎల్పీ నేత మహేశ్వర్ రెడ్డి

07

### నీళ్లు పోస్తే కాళ్లు కడిగినట్టేనా?



- కాళ్లు కడిగించుకునే దొరల సంస్కృతి మీది
- కేసీఆర్ కలెక్టర్లతో కాళ్లు మొక్కించుకోవడం దురహంకారం కదా?
- అధికారం పోయాక ప్రజలు, ఆత్మగౌరవం గుర్తుకు వచ్చాయా?
- బీఆర్ఎస్ నేతలకు మంత్రి సీతక్క స్ట్రాంగ్ కౌంటర్

02

### ఒకేసారి మూడు నెలల రేషన్



- రాష్ట్రాలకు కేంద్రం ఆదేశం

03



# పుష్కర స్నానంతో మహా పుణ్యం

### త్వరలోనే గోదావరి, కృష్ణా పుష్కరాలు కూడా..

- రూ.200 కోట్లతో కాళేశ్వరం పర్యాటక క్షేత్రంగా అభివృద్ధి
- గోదావరి పుష్కరాల వరకు మాస్టర్ ప్లాన్ అమలు చేస్తాం
- రాష్ట్రం ఏర్పడిన తర్వాత ఇక్కడ తొలిసారి సరస్వతీ పుష్కరాలు
- సరస్వతి పుష్కరాలు ప్రారంభించిన సీఎం రేవంత్ రెడ్డి
- సరస్వతి నది పుష్కర స్నానం చేసిన సీఎం, మంత్రులు

**మహా:** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంచలన కామెంట్స్ చేశారు. దళితుడిని ముఖ్యమంత్రిగా చేస్తానని చెప్పిన మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పదేండ్లు ఆ పనిచేయలేదని, కనీసం దళితుడిని ప్రతిపక్ష నేతగా చేయాలన్నారు. మీడియాతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిట్ చాట్ లో మాట్లాడుతూ.. కేటీఆర్ నాయకత్వంలో మాజీ మంత్రి హరీశ్ రావు పనిచేస్తానని చెప్పడంలో అర్థం లేదని అన్నారు. ఆ స్థానంలో బిల్లా అయితే ఏంటి..? రంగా అయితే ఏంటి..? అంటూ వ్యాఖ్యలు చేశారు. వాళ్ల కుటుంబంలో ఎవరి నాయకత్వం అయితే ఏమిటని సీఎం ప్రశ్నించారు.

మిగతా 2లో



### దళితుడికి ప్రతిపక్ష హోదా ఇవ్వాలె!

- దళితుడిని సీఎం చేస్తానని చెప్పి పదేళ్లలో ఆ పని చేయలేదు
- సీఎం చేయలేదు.. పార్టీ అధ్యక్షుడినైనా ఇప్పుడు చేయండి
- కేటీఆర్ నాయకత్వంలో పనిచేస్తానని హరీశ్ చెప్పడంలో అర్థమే లేదు
- కనీసం కొప్పుల ఈశ్వర్, రసమయి బాలకిషన్ పేర్లు చెప్తే బాగుండు
- మీడియా చిట్‌చాట్‌లో సీఎం రేవంత్ రెడ్డి హాట్ కామెంట్స్

వివరాలు 2లో

# డబుల్ ఇంజన్ ధోకా బాజ్ సర్కార్

### నా గొంతును వినిపించకుండా మీరు ఆపలేరు

**బీహార్ సర్కార్ అడ్డుకున్నా వెనకడుగు వేయలే**

- అంబానీ, అదానీల కోసమే ఎన్డీయే సర్కార్ పని చేస్తోంది
- ప్రతిపక్షాల డిమాండ్ మేరకే కులగణను అంగీకరించారు
- కేవలం 5 శాతం మంది ప్రజల ప్రయోజనాల కోసమే పని చేస్తారా?
- తెలంగాణలో చేపట్టిన విధంగా దేశవ్యాప్తంగా చేయాలని డిమాండ్ చేశాం
- ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ సంచలన వ్యాఖ్యలు
- 'శిక్షా న్యాయ్ సంవాద్' కార్యక్రమానికి వెళ్తుండగా అడ్డుకున్న పోలీసులు.. ఉద్రిక్తత
- పట్టువీడకుండా మిథిలా యూనివర్సిటీకి నడుచుకుంటూ వెళ్లిన కాంగ్రెస్ నేత



**మహా:** బీహార్ పర్యటనలో ఉన్న కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ ప్రధాని మోదీ, సీఎం నితీశ్ కుమార్ లపై ధ్వజమెత్తారు. దర్భంగాలోని అంబేద్కర్ హాస్టల్‌లో విద్యార్థులతో 'శిక్షా న్యాయ్ సంవాద్' పేరిట తలపెట్టిన ముఖా ముఖి కార్యక్రమానికి వెళుతున్న ఆయనను పోలీసులు అడ్డుకున్నారు. ఈ ఘటన తీవ్ర ఉద్రిక్తతకు దారితీసింది.

మిగతా 2లో



### టార్గెట్ చేసి వేధిస్తున్న హైడ్రా అధికారులు

**కొహెడ భూ యజమాని సంరెడ్డి బాల్ రెడ్డి ఆరోపణ**

**అబ్దుల్లాపూర్మెట్,మహా:** హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ పర్సనల్ గా టార్గెట్ చేసి.. తనపై కక్షపూరితంగా వ్యవహరిస్తూ ఇబ్బందులు పెడుతున్నారని వివాదంలో ఉన్న కొహెడ 951, 952 భూ యజమాని సంరెడ్డి బాల్ రెడ్డి ఆరోపించారు. బుధవారం హైడ్రా కమీషనర్ ఏవీ రంగనాథ్ వచ్చి అక్కడ జరుగుతున్న పనులను పరిశీలించారు. ఈ నెల 1న ఇదే భూమి విషయంలో ఫ్లాట్స్ ఓనర్స్, బాల్ రెడ్డికి మధ్య జరిగిన ఘర్షణలో మారణాయుధాలు ఉపయోగిస్తే సాధారణ దాడి కేసు ఎలా నమోదు చేస్తారు.

మిగతా 2లో

# ఉగ్రవాదాన్ని పెకిలించి వేస్తాం!

### ఆపరేషన్ సిందూర్ ఇంకా పూర్తి కాలేదు

- ఈనెల 17న ట్యాంక్ బండ్‌లో తిరంగా ర్యాలీ
- ప్రతి ఒక్కరూ రాజకీయాలకు అతీతంగా పాల్గొనాలి: కిషన్ రెడ్డి
- మన ఆత్మాభిమానాన్ని కాంగ్రెస్ తాకట్టు పెట్టింది
- విదేశీ వనితల కాళ్లను కడిగించడం అహంకారానికి నిదర్శమని ఫైర్



**మహా:** సమ్మక్క, సారలమ్మ పుట్టిన గడ్డపై మహిళలకు అత్యంత తీవ్రమైన అవమానం జరిగిందని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి రాష్ట్ర ప్రభుత్వంపై మండిపడ్డారు. ప్రపంచదేశాల ముందు తెలంగాణ ఆత్మగౌరవాన్ని పెంచాల్సింది పోయి వారి ముందు మన ఆత్మాభిమానాన్ని తాకట్టుపెట్టేట్లుగా కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవహరించడం సిగ్గుచేటు అన్నారు. విదేశీ వనితల కాళ్లను తెలంగాణ మహిళలతో, దళిత, గిరిజన యువతులతో కడిగించడం రేవంత్ రెడ్డి ప్రభుత్వం అహంకారానికి నిదర్శనమని మండి పడ్డారు.

మిగతా 3లో

### మళ్లీ కరోనా కల్లోలం

- హాంకాంగ్, సింగపూర్‌లో కేసులు నమోదు
- ఆసుపత్రుల్లో చేరుతున్న వారి సంఖ్య 30 శాతం



03



### మెట్రో ఛార్జీల బాదుడు

- రేపటి నుంచే పెంపు అమల్లోకి...
- మొదటి రెండు స్టాప్‌లకు రూ.12
- గరిష్ట టికెట్ ధర రూ. 75 పెంచుతూ నిర్ణయం

వివరాలు 2లో

# యాదాద్రీశుని సన్నిధిలో..

### యాదాద్రి, పోచంపల్లి సందర్శించిన అందాల భామలు

- సంప్రదాయ వస్త్రధారణతో ఆలయాల సందర్శన
- అఖండ దీపారాధన మండపంలో జ్యోతి ప్రజ్వలన కార్యక్రమానికి హాజరు
- పోచంపల్లిని సందర్శించిన 25 ఆఫ్రికా దేశాల పోటీదారులు
- ఇక్కత్ చీరల అందాలకు మిస్ కంటెస్టెంట్స్ ఫిదా



**మహా:** భువనగిరి జిల్లాలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారిని గురువారం మిస్ వరల్డ్ పోటీదారులు దర్శించుకున్నారు. మిస్ వరల్డ్ పోటీదారులకు ఆలయ సంప్రదాయం ప్రకారం అధికారులు ఘన స్వాగతం పలికారు. ఆలయ అతిథి గృహం నుంచి ప్రత్యేక బ్యాటరీ వాహనాల్లో కొండపైకి చేరుకున్న ఈ సుందరీమణులు, అఖండ దీపారాధన మండపంలో జరిగిన జ్యోతి ప్రజ్వలన కార్యక్రమంలో పాల్గొన్నారు.

మిగతా 2లో

# పుష్కర స్నానంతో మహా పుణ్యం

## త్వరలోనే గోదావరి, కృష్ణా పుష్కరాలు కూడా..



(మొదటిపేజీ తరువాయి)

హరీశ్ రావు కనీసం కొప్పుల ఈశ్వర్, రసమయి బాలకిషన్ ఇంకా ఎవరి నాయకత్వంలోనైనా పనిచేస్తానని చెప్పి ఉంటే బాగుండేదని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అభిప్రాయపడ్డారు. అధికారంలో ఉండగా దళితుడికి ముఖ్యమంత్రిగా అవకాశం ఇవ్వలేదని, ఇప్పుడైనా పార్టీ అధ్యక్షుడిని దళితుడిని చేస్తే బాగుంటుందని అన్నారు. నాయకత్వం అప్పగించడంతోపాటు విధేయంగా ఉండాలని అన్నారు. ఏఐసీసీ అధ్యక్షుడిగా దళిత వర్గానికి చెందిన మల్లికార్జున ఖర్గేను తాము గాంధీ కుటుంబంతో సమానంగా గౌరవిస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గుర్తు చేశారు.

**లాంటి గొప్ప కార్యక్రమం..**

పుష్కరాలలో పుణ్య స్నానం చేస్తే పుణ్యం లభిస్తుందని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. గురువారం సరస్వతి పుష్కరాలకు కాళేశ్వరం విచ్చేసిన ముఖ్యమంత్రి భక్తుల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన టెంట్ సిటీని పరిశీలించారు. జ్ఞాన సరస్వతి ఘాట్ వద్ద ఏర్పాటు చేరిన 17 అడుగుల ఏక శిలా సరస్వతి మాతా విగ్రహాన్ని ఆవిష్కరించి సరస్వతి ఘాట్‌ను ప్రజలకు అంకితం చేశారు. అనంతరం అంతర్వాహిని సరస్వతి నదిలో పుష్కర స్నానం ఆచరించి కాళేశ్వర ముక్తీశ్వర స్వామిని, శుభానందదేవిని, ప్రౌఢ సరస్వతి మాతను దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అనతరం సరస్వతి ఘాట్‌లో పుష్కరాలపై భక్తులను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం నా హయాంలో ఇలాంటి గొప్ప కార్యక్రమం నిర్వహించడం నా అదృష్టంగా భావిస్తున్నానని అన్నారు. రాష్ట్రంలో అయినా, దేశంలో అయిన నదులను పూజించడం మన సంస్కృతి, సంప్రదాయమని తెలిపారు. మంత్రి శ్రీధర్ బాబు మంథని నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయాలని



కోరడం జరిగిందని, మంథని నియోజకవర్గానికి పెద్ద చరిత్ర ఉన్నదని తెలిపారు. దేశ ఆర్థికాభివృద్ధికి ఆద్యుడు పివి నరసింహారావు మంథిని వాసి అన్నారు. ప్రపంచంలో మన దేశ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడానికి కృషి చేసిన పీవీ నరసింహారావు మంథని బిడ్డ, తదుపరి శ్రీపాదరావు ప్రాతినిధ్యం వహించారని అన్నారు. శ్రీపాద రావు సభను ఎంతో హుందాగా నడిపించారని తెలిపారు. రాష్ట్రంలో లక్షల కోట్లు విదేశీ, స్వదేశీ పెట్టు బడులను పెట్టించడం, ప్రైవేట్ రంగంలో వేల కోట్ల పెట్టుబడులను తేవడం రాష్ట్రం అభివృద్ధిలో శ్రీధర్ బాబు కృషి చాలా గొప్పదని అన్నారు.

**వంద కాదు, రెండు వందల కోట్లైనా..**

మంథని నియోజకవర్గ అభివృద్ధికి నిరంతరం కష్టపడే శ్రీధర్ బాబును ప్రజలే కాపాడుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. ఆయన సేవలు రాష్ట్రం యావత్తు అవసరమని, ఆయన నియోజకవర్గ అభివృద్ధి కి తక్కువ సమయం కేటాయింపు చేసి రాష్ట్ర అభివృద్ధికి ఎక్కువ సమయం కేటాయించాలని తెలిపారు. శ్రీధర్ బాబు రోజుకు 18 గంటలు పని చేస్తున్నారని కొనియాడారు. కాళేశ్వరం అభివృద్ధికి మాస్టర్ ప్లాన్ చేయాలని మంత్రి కోరారని, కానీ రూ.100 కోట్లు కావాలని అడిగారని తాను రూ.200.కోట్లు ఇస్తానని ప్రముఖ పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేస్తామని తెలిపారు. రాష్ట్రంలోనే కాళేశ్వరాన్ని గొప్పగా అభివృద్ధి చేయాడానికి వంద కాదు, రెండు వందల కోట్లు కేటాయించి ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేస్తామన్నారు. గోదావరి, కృష్ణా పుష్కరాలను, సమ్మక్క సారాలమ్మ జాతరను ఘనంగా నిర్వహిస్తామని అన్నారు. నియోజకవర్గ అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం తరుపున గ్రీన్ ఛానల్‌లో నిధులు విడుదల చేస్తా అన్నారు. మంథని నియోజక వర్గం ప్రజలు అదృష్టంగా గర్వంగా ఫీలయ్యే నాయకుడు మంత్రి శ్రీధర్ బాబు అని, తప్పకుండా మంథని నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు. సరస్వతి పుష్కరాలు ఘనంగా నిర్వహించుటకు ఏర్పాట్లు చేసిన జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మను, ఇతర శాఖల అధికారులను అభినందించారు.

# యాదాద్రీశుని సన్నిధిలో..



(మొదటిపేజీ తరువాయి)

తెలంగాణ సంస్కృతిని ప్రతిబింబించే కోలాటం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. కృష్ణశిలతో నిర్మితమైన యాదగిరి గుట్ట శ్రీలక్ష్మీ నరసింహస్వామి ఆలయ విశిష్టతను ప్రపంచ సుందరీమణులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య కుటుంబ సభ్యులు, జిల్లా అదనపు కలెక్టర్ వీరారెడ్డి, ఆర్డీవో కృష్ణారెడ్డి, ఆలయ సహాయ కార్యనిర్వహణాధికారి (ఏఈవో) భాస్కర్ తదితరులు పాల్గొన్నారు. సుందరీమణుల పర్యటన సందర్భంగా ఆక్టోపస్, తెలంగాణ స్పెషల్ పోలీస్ దళాలు, ఆలయ ఎస్పీఎఫ్ సిబ్బంది పటిష్టమైన భద్రతా ఏర్పాట్లను పర్యవేక్షించారు.

**పోచంపల్లిలో ఇక్కత్ కళావైభవం**

ముందుగా పోచంపల్లిలో చేనేత ఇక్కత్, డబుల్ ఇక్కత్ చీరల తయారీ, పుట్టపాక తేలియా రుమాల్, సిద్దిపేట గొల్లభామ, నారాయణపేట, గద్వాల చీరలు, వస్త్రాలను పరిశీలించారు. టూరిజం విలేజ్‌గా ప్రసిద్ధి చెందిన పోచంపల్లిని ఆఫ్రికా ఖండంలోని 25 దేశాలకు చెందిన మిస్ వరల్డ్ పోటీదారులు సందర్శించారు. గ్రామానికి విచ్చేసిన ఈ విదేశీ అతిథులకు స్థానిక ప్రజలు ఆత్మీయ స్వాగతం పలికారు. ఈ సందర్భంగా, ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన ఇక్కత్ చీరల విశిష్టతను, వాటి తయారీ విధానాన్ని సుందరీమణులు ఆసక్తిగా పరిశీలించారు. అంతేకాకుండా, కొందరు పోటీదారులు స్వయంగా మగ్గంపై చీరలు నేసి ఆనందం వ్యక్తం చేశారు. ఈ పర్యటన ద్వారా పోచంపల్లి చేనేత కళ అంతర్జాతీయ దృష్టిని ఆకర్షించింది. ప్రత్యేకమైన ఇక్కత్ చీరల తయారీ విధానాన్ని స్థానిక పార్కులో పరిశీలించిన అతిథులు.. నూలు వడకడం నుంచి రంగులు చొప్పించే క్లిష్టమైన ప్రక్రియలను చూసి ఆశ్చర్యచకితులయ్యారు. ఒక్క చీరకు వారాలు తీసుకునే శ్రమ, డిజైన్ల సృజనాత్మకత కంటెస్టెంట్ల మనసును హత్తుకుంది. చీరలపై భిన్న డిజైన్లను గమనించిన అతిథులు, కొందరు స్వయంగా రాట్నంతో నూలు వడికే ప్రయత్నం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఎం హనుమంతరావు, భువనగిరి ఎమ్మెల్యే అనిల్ కుమార్ రెడ్డి, రాచకొండ పోలీస్ కమిషనర్ సుధీర్ బాబు తదితరులు పాల్గొన్నారు.



# మెట్రో ఛార్జీల బాదుడు

- రేపటి నుంచే పెంపు అమల్లోకి
- మొదటి రెండు స్టాప్‌లకు రూ.12
- గరిష్ట టికెట్ ధర రూ. 75 పెంచుతూ నిర్ణయం

**మహా:** హైదరాబాద్ నగర మెట్రో ప్రయాణికులకు బ్యాడ్‌న్యూస్. టికెట్ ధరలను పెంచుతూ ఎల్అండ్‌టీ హైదరాబాద్ మెట్రో అధికారులు నిర్ణయం తీసుకున్నారు. పెరిగిన ధరలు మే 17వ తేదీ నుంచి (రేపటి నుంచి) అమల్లోకి వస్తాయని సంస్థ అధికారికంగా ప్రకటించింది. తాజా నిర్ణయం ప్రకారం.. ప్రస్తుతం ఉన్న కనిష్ఠ ఛార్జీ రూ.10 నుంచి రూ.12కు, గరిష్ట ఛార్జీ రూ.60 నుంచి రూ.65కు పెరిగాయి. నిర్వహణ ఖర్చులు పెరుగుతుండడంతోనే ఈ ఛార్జీల పెంపు అనివార్యమైనట్లు తెలుస్తోంది. ప్రస్తుతం కనిష్ట ఛార్జీ రూ.10 ఉండగా.. దాన్ని రూ.12కు పెంచారు. ఇక గరిష్ట ఛార్జీ రూ.60 ఉండగా.. దాన్ని రూ. 65కు పెంచారు. పెరుగుతున్న నిర్వహణ ఖర్చుల కారణంగా మెట్రో ఛార్జీలు పెంచినట్లు తెలుస్తోంది. కొవిడ్ మహమ్మారి కారణంగా ప్రయాణికుల సంఖ్య తగ్గడం వల్ల మెట్రో నష్టాల్లో కూరుకుపోయిందని గతంలోనే మెట్రో అధికారులు వెల్లడించారు. దానికి తోడుగా.. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఉచిత బస్సు ప్రయాణ పథకం కూడా మెట్రో రైలు ఆదాయంపై తీవ్ర ప్రభావం చూపింది. దీంతో ఛార్జీలు పెంపు ఒక్కటే మార్గంగా మెట్రో అధికారులు నిర్ణయం తీసుకున్నారు. ఈ ఛార్జీల పెంపు వల్ల మెట్రో రైలు సంస్థకు అదనంగా రూ.150 - రూ.200 కోట్ల ఆదాయం వస్తుందని అంచనా వేస్తున్నారు. ఛార్జీలు పెంపు మెట్రో సేవలను కొనసాగించడానికి, మౌలిక సదుపాయాలను మెరుగుపరచడానికి సహాయపడుతుందని అధికారులు భావిస్తున్నట్లు తెలిసింది.

# డబుల్ ఇంజన్ ధోకా బాజ్ సర్కార్



(మొదటిపేజీ తరువాయి)

పోలీసుల ఆటంకాలను అధిగమించి హాస్టల్ ప్రాంగణంలోకి ప్రవేశించిన రాహుల్ గాంధీ, బీహార్‌లోని ఎన్డీయే ప్రభుత్వంపై నిప్పులు చెరిగారు. దర్భంగాలోని అంబేద్కర్ హాస్టల్ వెలుపల ఈ ఘటన చోటుచేసుకుంది. రాహుల్ గాంధీ కాన్వాయ్‌ను పోలీసులు హాస్టల్ ప్రాంగణంలోకి ప్రవేశించకుండా నిలువరించారు. దీంతో కొంతసేపు అక్కడ ఉద్రిక్త వాతావరణం నెలకొంది. అయినప్పటికీ, రాహుల్ గాంధీ పట్టువీడకుండా, పోలీసుల అడ్డంకులను దాటుకుని హాస్టల్‌లోకి ప్రవేశించారు. బీహార్‌లోని నితీశ్ కుమార్ ప్రభుత్వాన్ని "డబుల్ ఇంజిన్ ధోకాబాజ్ సర్కార్" (డబుల్ ఇంజన్ మోసపూరిత ప్రభుత్వం) అంటూ తీవ్రస్థాయిలో విమర్శించారు. తమ పార్టీ అధికారంలోకి వస్తే సామాజిక న్యాయం అమలు చేసి తీరుతామని హామీ ఇచ్చారు. దేశంలో అణగారిన వర్గాల నుంచి వ్యతిరేకత ఎదురవుతుందనే భయంతోనే ప్రధాని మోదీ కులగణనకు అంగీకరించారని లోక్‌సభలో అన్నారని గుర్తు చేశారకు. వెనుకబడిన వర్గాల తరపున పోరాడుతున్న ప్రతిపక్షానికి ప్రధాని భయపడ్డారని అన్నారు.

**ఎందుకు ఆపలేకపోయిందో తెలుసా?..**

బిహార్‌లోని దర్భంగాలో నిర్వహించిన సమావేశంలో మిథిలా యూనివర్సిటీ విద్యార్థులను ఉద్దేశించి ఆయన మాట్లాడారు. తాను ఇక్కడికి రాకుండా అడ్డుకునేందుకు స్థానిక నేతలు, అధికారులు ఎంతో ప్రయత్నించారని అన్నారు. అన్ని అడ్డంకులను అధిగమించి వచ్చానని చెప్పారు. బిహార్‌లో యువతతో మమేకమయ్యేందుకు తలపెట్టిన ‘శిక్షా న్యాయ్ సంవాద్’ కార్యక్రమాన్ని రాహుల్ గాంధీ ప్రారంభించారు. ఈ సందర్భంగా మిథిలా యూనివర్సిటీ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ‘‘ఈ సమావేశాన్ని అడ్డుకునేందుకు అధికార పార్టీ నాయకులు, అధికారులు ఎంతో ప్రయత్నించారు. యూనివర్సిటీ గేటు బయటే నా కారును నిలిపివేశారు. అయినా, నేను వెనకడుగు వేయలేదు. నడుచుకుంటూ సభా వేదిక మీదికి చేరుకున్నాను. బిహార్ ప్రభుత్వం నన్ను ఎందుకు ఆపలేకపోయిందో తెలుసా? మీ అందరి అభిమానమే నన్ను ముందుకు నడిపించింది. ఇదే శక్తి నరేంద్ర మోదీని గద్దె దించుతుంది. ప్రతిపక్షాల డిమాండ్ మేరకే కులగణను మోదీ అంగీకరించారు. ఈ విషయం దేశ ప్రజలందరికీ తెలుసు’’ అని రాహుల్ అన్నారు. ఎన్డీయే ప్రభుత్వం ప్రజల సంక్షేమం కోసం కాకుండా...అంబానీ, అదానీల కోసమే పని చేస్తోందని రాహుల్ విమర్శించారు. కేవలం 5 శాతం మంది ప్రజల ప్రయోజనాల కోసమే మోదీ ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. దళితులు, ఓబీసీలు, ఆదివాసీలకు ఈ ప్రభుత్వంలో స్థానం లేదని, కార్పొరేట్ వ్యక్తులకే మోదీ గవర్నమెంట్ వత్తాసు పలుకుతోందని విమర్శించారు. కాంగ్రెస్ అధికారంలో ఉన్న తెలంగాణలో చేపట్టిన విధంగా దేశవ్యాప్తంగా కులగణన చేపట్టాలని, ప్రైవేటు కళాశాలలు, యూనివర్సిటీల్లో రిజర్వేషన్లు కల్పించాలని, ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ కోసం కేటాయించిన నిధులను విడుదల చేయాలని రాహుల్ గాంధీ డిమాండ్ చేశారు.



# రైతుల ప్రాణాలంటే ప్రభుత్వానికి లెక్కలేదా?

- కొనుగోలు కేంద్రాల వద్ద రైతు చనిపోతే పరిహారమేది?
- బీఆర్ఎస్ పాలనలో సివిల్ సప్లై అవినీతిపై చర్యలేవి?
- బీజేఎల్పీ నేత మహేశ్వర్ రెడ్డి

**మహా:** ధాన్యం కొనుగోలు కేంద్రం వద్ద రైతు చనిపోతే రూ. 50 లక్షల పరిహారం ఇవ్వాలనే ఆలోచన ప్రభుత్వానికి లేదంటూ బీజేఎల్పీ నేత మహేశ్వర్ రెడ్డి ధ్వజమెత్తారు. రైతుల ప్రాణాలంటే తెలంగాణ ప్రభుత్వానికి లెక్కలేదని విమర్శించారు. గురువారం బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో బీజేఎల్పీ నేత మహేశ్వర్ రెడ్డి ప్రెస్ మీట్ లో మాట్లాడుతూ.. ‘40 కేజీల వరి ధాన్యం బస్తా నుంచి 4 కేజీల తరుగు తీస్తున్నారు. 13 లక్షల క్వింటాళ్ల ధాన్యం తరుగు రూపంలో పక్కదారి పడుతుంది. 6 వేల కోట్ల రూపాయల తరుగు రూపంలో రైతుల నుంచే కొట్టేస్తున్నారు. ఇది ఎవరి ఖాతాల్లో చేరుతోంది. బ్లాక్ లిస్ట్ లో పెట్టిన రైస్ మిల్లు లు ఎన్ని?, బ్లాక్ లిస్ట్ లో పెట్టిన రైస్ మిల్లులకు మళ్ళీ ఎందుకు ధాన్యం పంపుతున్నారు ? ,గతంలో ధాన్యం తీసుకుని సీఎంఆర్ ఇవ్వని రైస్ మిల్లులకు ఎలాంటి చర్యలు తీసుకున్నారు ?, ధాన్యం కొనుగోలులో జరుగుతున్న అక్రమాలపై రాష్ట్ర ప్రభుత్వం సీబీఐతో దర్యాప్తు చేయించాలి. బీఆర్ఎస్ పాలనలో సివిల్ సప్లై శాఖలో అవినీతి జరిగిందని ఆరోపించిన రేవంత్, ఉత్తమ్.. ఎందుకోసం విచారణ చేయడం లేదు ?’ అని మహేశ్వర్ రెడ్డి ప్రశ్నించారు.

# సుప్రీంకోర్టుకు ముర్ము 14 ప్రశ్నలు

## రాష్ట్రపతి, గవర్నర్‌కు కోర్టులు గడువు ఎలా నిర్దేశిస్తాయి?

(మొదటిపేజీ తరువాయి)

వీటిపై సుప్రీం ఎలా స్పందిస్తున్నది ఆసక్తికరంగా మారింది.

**రాష్ట్రపతి అడిగిన ప్రశ్నలు ఇవే!**

- రాష్ట్రపతితోపాటు గవర్నర్‌కు అసలు కోర్టులు గడువు ఎలా నిర్దేశిస్తాయి?
- ఆర్టికల్ 142 కింద సుప్రీంకోర్టు రాష్ట్రపతి లేదా గవర్నర్ అధికారాలను తన సొంత అధికారాలతో ఎలా భర్తీ చేస్తుంది?
- అత్యున్నత న్యాయస్థాన ప్లీనరీ అధికారాలను రాష్ట్రాలు దుర్వినియోగం చేస్తున్నాయా?
- రాజ్యాంగంలోని ఆర్టికల్ 200 కింద బిల్లును సమర్పించినప్పుడు గవర్నర్ ముందు ఉన్న రాజ్యాంగపరమైన ఎంపికలు ఏమిటి?
- ఈ ఎంపికలను అమలు చేయడంలో గవర్నర్ మంత్రి మండలి సలహాకు కట్టుబడి ఉంటారా?
- ఆర్టికల్ 200 కింద గవర్నర్ రాజ్యాంగ విచక్షణాధికారం ఉపయోగించడం న్యాయబద్ధమేనా?
- ఆర్టికల్ 200 కింద గవర్నర్ చర్యలపై న్యాయ పరిశీలనపై ఆర్టికల్ 361 సంపూర్ణ నిషేధాన్ని విధిస్తుందా?
- ఆర్టికల్ 201 కింద రాష్ట్రపతి రాజ్యాంగ విచక్షణాధికారం ఉపయోగించడం న్యాయ బద్ధమేనా?
- ఆర్టికల్ 201 కింద రాష్ట్రపతి విచక్షణాధికారం వినియోగించడానికి కోర్టులు విధానపరమైన అవసరాలను నిర్ణయించవచ్చా?
- గవర్నర్ రిజర్వ్ చేసిన బిల్లులపై నిర్ణయం తీసుకునేటప్పుడు రాష్ట్రపతి ఆర్టికల్ 143 కింద సుప్రీంకోర్టు అభిప్రాయాన్ని కోరాలా?
- ఒక చట్టం అధికారికంగా అమల్లోకి రాకముందే గవర్నర్, రాష్ట్రపతి తీసుకునే నిర్ణయాలు న్యాయ బద్ధంగా ఉంటాయా?
- ఆర్టికల్ 142 ద్వారా రాష్ట్రపతి లేదా గవర్నర్ వినియోగించే రాజ్యాంగ అధికారాలను న్యాయవ్యవస్థ సవరించగలదా లేదా అధిగమించగలదా?
- ఆర్టికల్ 200 కింద గవర్నర్ అనుమతి లేకుండా రాష్ట్ర చట్టం అమలులోకి వస్తుందా?
- సుప్రీంకోర్టులోని ఏదైనా బెంచ్ ముందుగా ఒక కేసులో గణనీయమైన రాజ్యాంగ వివరణ ఉందో లేదో నిర్ణయించి, ఆర్టికల్ 145(3) కింద ఐదుగురు న్యాయమూర్తుల బెంచ్‌కు సూచించగలరా?



- ఈ మొత్తం 14 ప్రశ్నలను రాజ్యాంగంలోని 143 ఆర్టికల్ కింద ఉన్న ప్రత్యేక అధికారాలను వినియోగించుకుని రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము సంధించారు. వాటిపై తమ అభిప్రాయాలను కూడా తెలియజేయాలని సుప్రీంకోర్టును అడిగినట్లు సమాచారం. దీంతో సీజేఐ జస్టిస్ బీఆర్ గవాయ్ త్వరలోనే రాజ్యాంగ ధర్మాసనం ఏర్పాటు చేసే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.

### అసలేం జరిగిందంటే?

తమిళనాడు శాసనసభ ఆమోదం తెలిపిన 10 బిల్లులను ఆ రాష్ట్ర గవర్నర్ ఆర్ ఎన్ రవి ఆమోదించకుండా తన వద్ద ఉంచుకోవడం సరికాదని కొద్ది రోజుల క్రితం సుప్రీంకోర్టు తీర్పునిచ్చింది. 415 పేజీల తీర్పును వెలువరించిన సర్వోన్నత న్యాయస్థానం, రాష్ట్రాలు పంపే బిల్లులను రాష్ట్రపతి/గవర్నర్ గరిష్ఠంగా మూడు నెలల్లోగా ఆమోదించడమో లేకుంటే తిప్పి పంపించడమో చేయాలని వ్యాఖ్యానించింది. అయితే బిల్లులను వెనక్కి తిప్పి పంపితే ఎందుకు అలా చేశారనే కారణాలు కూడా చెప్పాలని పేర్కొంది. అంతే కాదు గవర్నర్లు బిల్లులపై జాప్యం చేస్తుంటే సుప్రీంకోర్టును ఆశ్రయించవచ్చని రాష్ట్రాలకు స్పష్టం చేసింది. గవర్నర్ల నిష్క్రియాపరత్వం న్యాయసమీక్ష పరిధిలోకి వస్తుందని తెలిపింది. రాజ్యాంగ అధికరణం 142 ద్వారా అటువంటి సంపూర్ణ అధికారం సుప్రీంకోర్టుకు ఉందని వెల్లడించింది. ఈ నేపథ్యంలో ఇప్పుడు ముర్ము సుప్రీంను ప్రశ్నించారు. దేశవ్యాప్తంగా ఇది చర్చనీయాంశమైంది. సుప్రీం తీర్పును ఆధారంగా చేసుకుని తమిళనాడు గవర్నర్ ఆమోదం లేకుండానే పలు బిల్లులు ఆమోదం పొందినట్లుగా భావించి జీవోలు కూడా విడుదల చేసింది.



# టార్గెట్ చేసి వేధిస్తున్న హైడ్రా అధికారులు

## కొహెడ భూ యజమాని సంరెడ్డి బాల్ రెడ్డి ఆరోపణ

(మొదటిపేజీ తరువాయి)

హత్య యత్నం కేసు నమోదు చేయకుండా ఏమీ చేశారని రంగనాథ్ సీఐని ప్రశ్నిస్తూ ఫైర్ అయ్యాడు. దీంతో ఇదే విషయంలో భూ యజమాని బాల్ రెడ్డి గురువారం మీడియా సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ పర్సనల్ గా టార్గెట్ చేసి వేధిస్తున్నారని ఆరోపించారు. అలాగే తాను నిర్మించుకున్న వ్యవసాయ క్షేత్రాన్ని ఫిబ్రవరి లో హైడ్రా కూచివేసిందన్నారు. తాను న్యాయబద్ధంగా కోర్టు ద్వారా ముందుకు వెళ్తుంటే తనను అనేక ఇబ్బందులు పెట్టి వేధిస్తున్నారన్నారు. హైడ్రా అధికారులకు బాల్రెడ్డి ఒక్కడే కనిపిస్తున్నట్లుందని అన్నారు. సిటీలో చాలా సమస్యలున్నాయని వాటిపై ఫోకస్ పెడితే బాగుటుందన్నారు. తాను కొనుగోలు భూమిలో అప్పుడు కూడా ఎలాంటి వెంచర్ లేదని తెలిపారు. వెంచర్ ఉండి ఉంటే న్యాయబద్ధంగా తనపై కోర్టులో కొట్లాడాలని అన్నారు. తన వ్యవసాయ క్షేత్రంలో తనను ప్రశాంతంగా ఉండనివ్వకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నారని అన్నారు. నేను చట్టానికి లోబడి ముందుకు వెళ్తానని చెప్పారు.



# ఒకేసారి 3 నెలల రేషన్

## రాష్ట్రాలకు కేంద్రం ఆదేశం

**మహా :** వర్షాకాలంలో తిండి గింజల నిల్వ, రవాణాలో అంతరాయాలు తలెత్తే అవకాశం ఉన్న నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాలకు కీలక ఆదేశాలు జారీ చేసింది. జూన్ నుంచి మొదలయ్యే వర్షాకాలం, వరదల వంటివి రాష్ట్రాలకు అడ్డంకులుగా మారవచ్చన్న అంచనాల నేపథ్యంలో, అన్ని రాష్ట్రాలు/కేంద్ర పాలిత ప్రాంతాలు జాతీయ ఆహార భద్రత చట్టం కింద ఆగస్టు 2025 వరకు అవసరమైన తిండి ధాన్యాలను ముందస్తుగానే లిఫ్టింగ్ చేసి, పంపిణీ చేయాలని స్పష్టం చేసింది. మూడు నెలల కోటాను ఒకేసారి పంపిణీ చేయాలని నిర్ణయించింది. ఈ మేరకు అన్ని రాష్ట్రాల పౌరసరఫరాల శాఖ ముఖ్య కార్యదర్శులకు కేంద్ర ఆహార, ప్రజా పంపిణీ మంత్రిత్వ శాఖ డిప్యూటీ డైరెక్టర్ రాహుల్ సింగ్ లేఖ రాశారు. మే 30లోగా జూన్, జూలై, ఆగస్టు నెలలకు సంబంధించిన సరకును లబ్ధిదారులకు అందించాలని పేర్కొన్నారు. ముందస్తు బియ్యం లిఫ్టింగ్, పంపిణీ ప్రక్రియలో భారత ఆహార సంస్థ (ఎఫ్‌సీఐ) గోడౌన్లలో తగినంత నిల్వలు ఉండేలా చూసుకోవాలని, రాష్ట్ర ప్రభుత్వా లతో సమన్వయం చేసుకుని అవసరమైన చర్యలు తీసుకోవాలని కూడా ఆదేశించారు. ఈ ఉత్త ర్వులు సంబంధిత అధికారుల అనుమతి మేరకు తక్షణం అమల్లోకి వస్తాయన్నారు.

**రాష్ట్రంలో జూన్‌లోనే 3 నెలల సరఫరా**

ఏప్రిల్ కోటా రేషన్ బియ్యం పంపిణీ ప్రక్రియ పూర్తవుతున్న నేపథ్యంలో వచ్చే జూన్‌లో మూడు నెలల కోటాను విడుదల చేస్తామని రాష్ట్ర ప్రభుత్వం కేంద్రానికి తెలియజేసినట్లు సమాచారం. ప్రతినెలా 1.75 లక్షల మెట్రిక్ టన్నుల బియ్యం అవసరమైన నేపథ్యంలో మూడు నెలలకు సంబంధించి సుమారు 5 లక్షల మెట్రిక్ టన్నుల బియ్యం అవసరం. రాష్ట్రంలో సన్నబియ్యం పంపిణీ చేస్తున్న కారణంగా గోడౌన్‌ల నుంచి సన్న బియ్యం నిల్వలను సమీకరించి వచ్చే నెలలో మూడు నెలల రేషన్ కోటాను విడుదల చేసేందుకు పౌర సరఫరాల శాఖ సన్నాహాలు చేస్తోంది.

## నీళ్లు పోస్తే కాళ్లు కడిగినట్టేనా?

### కాళ్లు కడిగించుకునే దొరల సంస్కృతి మీది

### కేసీఆర్ కలెక్టర్లతో కాళ్లు మొక్కించుకోవడం దురహంకారం కదా?

### అధికారం పోయాక ప్రజలు, ఆత్మగౌరవం గుర్తుకు వచ్చాయా?

### బీఆర్ఎస్ నేతలకు మంత్రి సీతక్క స్ట్రాంగ్ కౌంటర్

**మహా:** ప్రతి చిన్న విషయానికి తెలంగాణ సెంటిమెంటును రుద్ది ప్రతిష్టను దిగజార్చవద్దని మంత్రి సీతక్క హెచ్చరించారు. మిస్ వరల్డ్ కంటేస్టెంట్ల ములుగు, రామప్ప దేవాలయ పర్యటనను వివాదాస్పదం చేస్తున్నారని బీఆర్ఎస్‌పై మంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు. స్వార్థ రాజకీయాల కోసం ప్రతి అంశాన్నీ వక్రీకరించడం బీఆర్ఎస్‌కు పరిపాటిగా మారింది అంటూ ఫైర్ అయ్యారు. ఈ సందర్భంగా నిన్న మిస్ వరల్డ్ కాంటెస్ట్స్ వరంగల్ వేయి స్తంభాల గుడి, రామప్ప గుడి వద్ద హెరిటేజ్ వాక్ పర్యటన ఏర్పాట్లు చేసిన ఉన్నతాధికారులకు మంత్రి సీతక్క ధన్యవాదాలు తెలిపారు. హెరిటేజ్ వాక్ సక్సస్ కావడంతో బీఆర్ఎస్ నేతలు కళ్లలో నిప్పులు పోసుకున్నారని, కోడిగుడ్డు మీద ఈకలు పీకే ప్రయత్నం చేస్తున్నారని సెటైర్లు వేశారు. ఎవంక ట్రంప్ వచ్చినప్పుడు తోక పట్టుకొని తిరిగిన నాయకుడు.. ఎలాంటి సంస్కృతి సంప్రదాయాలు పాటించారో అందరికీ తెలుసన్నారు. గుళ్లలోకి కాళ్ళు కడుక్కొని వెళ్ళడం గిరిజన సంప్రదాయం.. అదే అక్కడ పాటించారు. అందులో ఒక ఈవెంట్ మేనేజ్మెంట్ అమ్మాయి కాళ్ళకు నీళ్ళు పోసింది. దానిని పట్టుకొని తెలంగాణ ప్రభుత్వం చేసిందని బద్నాం చేస్తున్నారని, నిస్సిగ్గుగా అబద్ధాలు ప్రచారం చేస్తున్నారని దుయ్యబట్టారు. తెలంగాణ ప్రభుత్వం కాళ్ళు కడిగితే అందరి కాళ్ళు కడిగించాలి కదా..? దానిని ప్రభుత్వానికి అంటగట్టడం సిగ్గు అనిపించడం లేదా? కవితమ్మ కాళ్ళ దగ్గర కలెక్టర్‌ను కూర్చోబెట్టినప్పుడు.. కేసీఆర్ కలెక్టర్లతో కాళ్ళు మొక్కించుకోవడం మీ దురహంకారం కదా.. దానికి వ్యతిరేకంగానే కదా ప్రజలు మిమ్మల్ని పక్కన పెట్టారంటూ కామెంట్స్ చేశారు.



**అబద్ధాలకు అంబాసిడర్ ఆమె..**

తెలంగాణ ఆత్మగౌరవం గురించి మాట్లాడే అర్హత మీకుందా..? అంటూ నిప్పులు చెరిగారు. ఈమధ్య సబితా ఇంద్ర రెడ్డి ములుగు మీద పచ్చి అబద్ధాలు చెబుతున్నారని, ఆమె మంత్రిగా ఉన్నప్పుడు ఏం మానవత్వం చూపిందో తెలుసని.. అబద్ధాలు కాకుండా వాస్తవాలు మాట్లాడితే బాగుంటుందని సూచించారు. అబద్ధాలకు అంబాసిడర్‌గా సబితమ్మ మారకూడదన్నారు. అధికారం పోయాక.. ప్రజలు, ఆత్మగౌరవం మీకు గుర్తుకు వచ్చిందా..? అని ప్రశ్నించారు. ఇవాంక ట్రంప్ హైదరాబాద్ వచ్చినప్పుడు ఆమె వెంట తిరిగిన నాయకుడు ఎలాంటి సంస్కృతి సంప్రదాయాలు పాటించారో అందరికీ తెలుసన్నారు. గిరిజన సంప్రదాయంలో గుడిలోకి వెళ్లే ముందు కాళ్లు కడుగుకొని వెళ్లడం సంప్రదాయం.. అదే అక్కడ పాటించారన్నారు. ఆ సమయంలో ఒక ఈవెంట్ మేనేజ్‌మెంట్ అమ్మాయి.. కాళ్లకు నీళ్లు పోసిందని.. దాన్ని పట్టుకుని నిస్సిగ్గుగా అబద్ధాలు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. ఒక వేళ తెలంగాణ ప్రభుత్వం కాళ్లు కడిగిస్తే.. అందరి కాళ్లు కడిగించాలి కదా? కానీ అక్కడ అలా జరగలేదన్నారు. అయినా దాన్ని ప్రభుత్వానికి అంటగట్టడం సిగ్గు అనిపించడం లేదా? అని బీఆర్ఎస్ నేతలపై ఫైరయ్యారు.

## మళ్లీ కరోనా కల్లోలం

### హాంకాంగ్, సింగపూర్‌లో కేసులు నమోదు

### ఆసుపత్రుల్లో చేరుతున్న వారి సంఖ్య 30 శాతం



**మహా:** ఆసియాలో మళ్లీ కరోనా వేవ్ మొదలైన సూచనలు కనబడుతున్నాయి. హాంకాంగ్, సింగపూర్‌లో కరోనా కేసులు పెరుగుతుండటంతో స్థానిక అధికారులు ప్రజలను అప్రమత్తం చేశారు. హాంకాంగ్‌లో వైరస్ వ్యాప్తి ఎక్కువగా ఉందని స్థానిక అధికారి ఒకరు హెచ్చరించారు. ఇటీవల శాంపిల్స్‌లో అనేకం పాజిటివ్‌గా తేలాయని అన్నారు. ఈ ఏడాది ఈ స్థాయిలో కోవిడ్ పాజిటివ్స్ రావడం ఇదే తొలిసారని అన్నారు. మే 3తో ముగిసిన వారంలో 31 కొవిడ్ మరణాలు నమోదు అయ్యాయని, ఈ ఏడాది ఇదే గరిష్ఠ సంఖ్య అని కూడా తెలిపారు. రెండేళ్ల నాటి కొవిడ్ ఇన్ఫెక్షన్ దశతో పోలిస్తే కేసుల సంఖ్య తక్కువగానే ఉన్నప్పటికీ పరీక్షల్లో వైరల్ లోడ్ పెరుగుతున్నట్టు అధికారులు గుర్తించారు. దీనర్థం వైరస్ వ్యాప్తి ఎక్కువగా ఉందని భావించాలని అన్నారు.

**30 శాతం పెరుగుదల..**

ఇక పొరుగున ఉన్న సింగపూర్‌లో కొవిడ్ కేసులు పెరుగుతుండటంతో అధికారులు అప్రమత్తమయ్యారు. దాదాపు ఏడాది తరువాత అక్కడి ఆరోగ్య శాఖ కొవిడ్ కేసుల సంఖ్యను తాజాగా వెల్లడించింది. మే3తో ముగిసిన వారంలో కేసుల సంఖ్య 14200గా ఉందని, అంతకుముందు వారంతో పోలిస్తే ఇది 28 శాతం ఎక్కువని అధికారులు అన్నారు. ఆసుపత్రుల్లో చేరుతున్న వారి సంఖ్య కూడా 30 శాతం పెరిగిందని చెప్పారు. జనాభాలో తగ్గుతున్న ఇమ్యూనిటీ కారణంగా కేసుల సంఖ్య పెరుగుతూ ఉండొచ్చని అధికారులు అనుమానిస్తున్నారు. ప్రస్తుత వేరియంట్ల వ్యాప్తి సామర్థ్యం గతంలో కంటే ఎక్కువగా లేదని కూడా చెబుతున్నారు. వ్యాధి తీవ్రత కూడా మునుపటి లాగానే ఉందని వివరించారు.

## అమెరికా వస్తువులపై భారత్ జీరో టారిఫ్ ఆఫర్ చేసిందన్న ట్రంప్

### వాణిజ్యపరమైన చర్చలు జరుగుతున్నాయన్న జైశంకర్

### తొందరపడి వ్యాఖ్యలు చేయరాదని ట్రంప్ కు పరోక్ష హితవు

**మహా:** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చేసిన 'జీరో టారిఫ్' ఆఫర్ల వ్యాఖ్యలపై విదేశాంగ శాఖ మంత్రి ఎస్. జైశంకర్ స్పందించారు. అమెరికా నుంచి దిగుమతి చేసుకునే అనేక వస్తువులపై భారత్ 'జీరో టారిఫ్‌లు' ఆఫర్ చేసిందని ట్రంప్ అన్నారు. ఈ వ్యాఖ్యలపై జైశంకర్ స్పందిస్తూ, "రెండు దేశాల మధ్య వాణిజ్యపరమైన చర్చలు జరుగుతున్నాయి. ఇవి చాలా సంక్లిష్టమైన చర్చలు. ప్రతి అంశంపైనా తుది నిర్ణయం తీసుకునే వరకు ఇవి సాగుతూనే ఉంటాయి. వాణిజ్య ఒప్పందం అనేది ఇరు దేశాలకూ పరస్పరం ప్రయోజనకరంగా ఉండాలి. అది ఖరారయ్యే వరకు దాని గురించి ప్రకటన చేయడం తొందరపాటు



అవుతుంది" అని ట్రంప్ పేరును నేరుగా ప్రస్తావించకుండానే వివరించారు.

## రూ. 10 వేల కోట్ల స్కామ్..

### ముమ్మాటికి అవినీతి, నమ్మకద్రోహమే

### సీఎం రేవంత్ రెడ్డికి కోర్టు శిక్షలు తప్పవు

### కంచె భూముల వ్యవహారంలో తప్పు ఒప్పుకోవాలి

### సీఎం మూర్ఖత్వంతో అధికారులు జైలుకు వెళ్తారు

### ఎక్స్‌లో మాజీ మంత్రి కేటీఆర్ హాట్ కామెంట్స్

**మహా:** సుప్రీంకోర్టు కంచె గచ్చిబౌలి భూములపై విచారణ సందర్భంగా అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ చేసిన వ్యాఖ్యలపై గురువారం ఎక్స్ వేదికగా మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పందించారు. వందల బుల్డోజర్లతో ధ్వంసం చేసిన కంచె గచ్చిబౌలి అడవులను తిరిగి పునరుద్ధరించాలని లేకుంటే సీఎం రేవంత్ రెడ్డికి కోర్టు శిక్షలు తప్పవు అని హెచ్చరించారు. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ కంచె గచ్చిబౌలి భూముల వ్యవహారంలో రేవంత్ రెడ్డి తన తప్పు ఒప్పుకోవాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం తరఫున వాదిస్తున్న అడ్వకేట్‌ను హెచ్చరించిన సుప్రీంకోర్టు, కంచె గచ్చిబౌలి అడవుల విధ్వంసానికి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శితో పాటు పలువురు అధికారులను జైలుకు పంపించాలా అంటూ హెచ్చరించిందన్నారు. రేవంత్ రెడ్డి చేసిన తప్పులకు తెలంగాణ ప్రభుత్వ అధికారులు శిక్ష ఎదుర్కొనే పరిస్థితి నెలకొందన్నారు. తెలంగాణ ప్రభుత్వ అధికారులకు సుప్రీంకోర్టు హెచ్చరికలు జారీ చేసిందన్నారు. రేవంత్ రెడ్డి మూర్ఖత్వం వల్ల అధికారులు జైలుకు వెళ్లాల్సి వస్తుందన్నారు. ఇవన్నీ ఇంటికి తాను బాధ్యుడిని కాదని రేవంత్ రెడ్డి తప్పించుకునే అవకాశం లేదన్నారు. రేవంత్ రెడ్డి సుప్రీంకోర్టు చేసిన వ్యాఖ్యలపై, కంచె గచ్చిబౌలి వ్యవహారంలో చేసిన తప్పులను ఒప్పుకోవాలని అన్నారు.



కంచె గచ్చిబౌలి భూములను అమ్మి పది వేల కోట్ల రూపాయల స్కాం చేయడం ముమ్మాటికి అవినీతి, నమ్మకద్రోహమే అన్నారు. సెలవుదినాల్లో బుల్డోజర్లను పంపి అడవులను ధ్వంసం చేయడం ముమ్మాటికి పర్యావరణ చట్టాల ఉల్లంఘనే అన్నారు. రేవంత్ రెడ్డి బాధ్యతారాహిత్య చర్యల ఫలితంగా పర్యావరణానికి తీవ్ర నష్టం కలిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. కంచె గచ్చిబౌలి భూములను ప్రభుత్వం కాపాడాల్సిందేనని స్పష్టం చేశారు. ఇప్పటికైనా రేవంత్ రెడ్డి తాను సృష్టించిన విధ్వంసానికి, తన బాధ్యతారాహిత్యానికి, చేసిన పది వేల కోట్ల స్కాంకు బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు.

## ఉగ్రవాదాన్ని పెకిలించి వేస్తాం!

(మొదటిపేజీ తరువాయి)

గురువారం రాష్ట్ర కార్యాలయంలో జరిగిన మహిళా మోర్చా సమావేశంలో మాట్లాడుతూ.. భారత్‌పై దాడి చేస్తే తాము క్యాండిల్ లైట్స్ వెలిగించం, బ్రహ్మోస్ ప్రయోగిస్తాం అనే ధైర్యాన్ని కనబర్చారు. పుల్వామా తర్వాత ఎయిర్ స్ట్రైక్స్, పఠాన్‌కోట్ తర్వాత సర్జికల్ స్ట్రైక్స్ నిర్వహించారు. పెహల్గామ్‌లో భార్యల కళ్లముందే భర్తలను ఉగ్రవాదులు క్రూరంగా హత్య చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. ఉగ్రవాదులను వదిలే ప్రసక్తే లేదని చెప్పిన ప్రధాని మోడీ ఆ మాట ప్రకారమే పాక్‌లోని ఉగ్రవాద స్థావరాలు, ఇంటిని లక్ష్యంగా చేసుకుని భారత సైన్యం ధ్వంసం చేశారు. కేవలం 23 నిమిషాల్లోనే పాకిస్థాన్ లోని 9 ఉగ్రస్థావరాలను నేలమట్టం చేశారు. మోడీ మోదీ నాయకత్వంలో 'న్యూ ఇండియా' ఆవిర్భవించిందన్నారు. భారత్ నిర్వహించిన ఆపరేషన్ సిందూర్ అద్భుత విజయాన్ని సాధించింది. అమాయకుల ప్రాణాలు పోకుండా ఈ ఆపరేషన్ చేపట్టడం జరిగిందన్నారు. ప్రపంచానికి గుర్తుండిపోయేలా అత్యాధునిక సాంకేతిక సామర్థ్యంతో భారత్ సైనిక శక్తిని చాటింది. ఆపరేషన్ సిందూర్ ఇంకా పూర్తికాలేదు. పాకిస్తాన్ ఉగ్రవాద చర్యలను ప్రోత్సహించినా, భారత సౌభ్రాతృత్వాన్ని దెబ్బతీసే ప్రయత్నం చేసినా ఊరుకునే ప్రసక్తేలేదని స్పష్టం చేశారు. ఈనెల 17న ట్యాంక్ బండ్‌లో నిర్వహించే తిరంగా ర్యాలీలో ప్రతి ఒక్కరూ రాజకీయాలకు అతీతంగా పాల్గొనాలని కోరారు. ర్యాలీని విజయవంతం చేయడానికి మహిళా మోర్చా ఆధ్వర్యంలో స్వయం సహాయక బృందాలు, ఎన్జీవోలు, అన్ని వర్గాల ప్రజలు చైతన్యవంతంగా పాల్గొనేలా పనిచేయాలని సూచించారు. దేశంలో గత యూపీఏ హయాంలో ఉగ్రవాద కార్యకలాపాలు



అనేకంగా జరిగాయని, అప్పుడు సంఘటనలు జరిగినప్పుడు కేవలం సంతాపాలు ప్రకటించి మరిచిపోయేవారని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి పేర్కొన్నారు. ప్రధానిగా మోడీ అధికారం చేపట్టిన తరువాత భారత సైన్యం పాకిస్తాన్ ఉగ్రస్థావరాలను ధ్వంసం చేసి, ఐఎస్ఐ నెట్‌వర్క్‌ను అంతం చేసి నూతన అధ్యాయానికి నాంది పలికిందన్నారు. మహిళా సాధికారతకు, మహిళల ధైర్యసాహసాలకు ప్రతీక అయిన రాణి రుద్రమదేవి ఏలిన గడ్డపై, చారిత్రక రామప్ప ఆలయ ప్రాంగణంలో తెలంగాణ మహిళలను అవమానించడం దురదృష్టకరం. అతిథి దేవో భవ మన విధానం కానీ అతిథిని గౌరవించే క్రమంలో మన మహిళల ఆత్మగౌరవాన్ని తగ్గించేలా వ్యవహరించడం క్షమార్హం కాదు. ప్రజల గౌరవాన్ని కాపాడటం ప్రభుత్వ బాధ్యత దీనికి విరుద్ధంగా కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవహరించడాన్ని తెలంగాణ బీజేపీ తీవ్రంగా ఖండిస్తోంది. కాంగ్రెస్ ప్రభుత్వం తీరు ఏమాత్రం సమర్థనీయం కాదన్నారు. ఇందుకు సోనియా, రాహుల్ గాంధీలతోపాటుగా రేవంత్ రెడ్డి భారతీయ మహిళలకు, తెలంగాణ మహిళా సమాజానికి బేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

## భారత్ దూకుడు

### ప్రపంచ రక్షణ నిపుణుల ప్రశంసలు.. పాకిస్తాన్ పతనం

**మహా:** ప్రపంచంలోని ప్రముఖ రక్షణ నిపుణులు టామ్ కూపర్ మరియు జెనిఫర్ జెంగ్‌ల తర్వాత, తాజాగా మరో ప్రఖ్యాత రక్షణ నిపుణుడు జాన్ స్పెన్సర్ సంచలన వ్యాఖ్యలు చేశారు. భారత్ కేవలం మూడు రోజుల్లో భీకరమైన విధ్వంసం సృష్టించి, తన పోరాటం కోసం ఐక్యరాజ్యసమితి (యూఎన్ఓ) లేదా మరే ఇతర దేశం యొక్క సహాయం అవసరం లేదని నిరూపించింది. ముగ్గురు నిపుణులు ఏకగ్రీవంగా చెబుతున్న దాని ప్రకారం, అణు శక్తి కలిగిన ఒక దేశం కేవలం మూడు రోజుల్లో మోకరిల్లేలా ఇంత త్వరగా ఇంత పెద్ద ప్రతీకారం ఏ దేశం కూడా తీసుకోలేదు. పాకిస్తాన్‌లో జరిగిన సర్వనాశనానికి సంబంధించిన సాక్ష్యాలను ప్రపంచం కళ్లారా చూస్తోంది. ముఖ్యంగా నూర్ ఖాన్ మరియు సర్గోధ వైమానిక స్థావరాలతో సహా 11 వైమానిక స్థావరాలు ధ్వంసం కావడం, వాటి వల్ల వెలువడిన రేడియేషన్ గురించిన వార్తలు ప్రపంచవ్యాప్తంగా వ్యాపించాయి. ఇది ఒక స్పష్టమైన సాక్ష్యం. మరోవైపు, భారతదేశం యొక్క ఐదు అంతస్తుల భద్రతా వ్యవస్థకు సంబంధించిన ఒక పెద్ద వార్త వెలుగులోకి వచ్చింది. ఇందులో అత్యాధునికమైన ఎస్ 400 'సుదర్శన చక్ర' యొక్క శక్తిని ప్రపంచం చూసింది. యుద్ధ విరమణ జరిగిన మరుసటి రోజే, భారతదేశం రష్యాకు ఎస్ 400 యొక్క మరొక భారీ ఆర్డర్‌ను ఇచ్చింది. అంతేకాకుండా, దీని కంటే కూడా అధునాతనమైన ఎస్ 500 కొనుగోలు గురించి చర్చలు ప్రారంభించింది. ప్రపంచంలోనే అత్యంత అత్యాధునికమైన ఈ ఎస్ 500 రక్షణ వ్యవస్థ ప్రస్తుతం కేవలం రష్యా వద్ద మాత్రమే ఉంది. ఈ వ్యవస్థ ప్రస్తుత వ్యవస్థల కంటే అనేక రెట్లు మెరుగైనది మరియు 600 కిలోమీటర్ల దూరం వరకు, ఆకాశంలో 200 కిలోమీటర్ల ఎత్తు వరకు లక్ష్యాలను ఛేదించగలదు. ముఖ్యమైన విషయం ఏమిటంటే, భారతదేశం తన మిత్రదేశమైన రష్యాతో కలిసి ఈ ప్రాజెక్ట్‌ను భారతదేశంలోనే ఏర్పాటు చేయడానికి సిద్ధంగా ఉంది. కొత్త సన్నాహాల మధ్య, భారతదేశం పాకిస్తాన్‌కు మద్దతు ఇస్తున్న టర్కీ మరియు అజర్‌బైజాన్‌లతో వ్యాపార సంబంధాలు తెంచుకోవాలని నిర్ణయించింది. టర్కీ మరియు అజర్‌బైజాన్ ఉగ్రవాదానికి మద్దతు ఇవ్వడంతో, భారతీయ వ్యాపార వర్గాలు టర్కీతో 100 శాతం వ్యాపారాన్ని నిలిపివేశాయి. టర్కీ మరియు అజర్‌బైజాన్ భారతదేశం నుండి లక్షలాది మంది పర్యాటకులు సందర్శించే మరియు వ్యాపారం చేసే ముఖ్యమైన ప్రదేశాలు. భారతీయ పర్యాటకుల ద్వారా వారికి ప్రతి సంవత్సరం వేల కోట్ల రూపాయల వ్యాపారం జరుగుతుంది. ఇప్పుడు ఈ రెండు దేశాల బుకింగ్‌లు వేగంగా రద్దు అవుతున్నాయి. గుజరాత్, రాజస్థాన్, మహారాష్ట్ర మరియు మధ్యప్రదేశ్‌లోని టూర్ ఆపరేటర్లు స్వయంగా అన్ని బుకింగ్‌లను రద్దు చేశారు. దేశంలోని పాలరాయి (మార్బెల్) వ్యాపారంలో 70% టర్కీ నుండి వస్తుంది. అనేక రాష్ట్రాల వ్యాపారులు పాలరాయి, ఆపిల్ మరియు అనేక ఇతర వస్తువుల దిగుమతి ఆర్డర్‌లను టర్కీ నుండి రద్దు చేశారు. అంతేకాకుండా, చలనచిత్ర పరిశ్రమ కూడా టర్కీలో జరగాల్సిన షూటింగ్ షెడ్యూల్‌లను రద్దు చేస్తోంది. భూకంపం సంభవించినప్పుడు టర్కీకి మొట్టమొదట సహాయ సామగ్రి మరియు రెస్క్యూ బృందాలను పంపిన దేశం భారతదేశం. అయినప్పటికీ, టర్కీ పహల్గామ్‌లో అమాయకులను చంపిన ఉగ్రవాదులకు మద్దతుగా నిలిచింది. భారతదేశం యొక్క ఈ బహిష్కరణ టర్కీ మరియు అజర్‌బైజాన్ యొక్క పరిశ్రమలు మరియు పర్యాటక ఆదాయంపై తీవ్ర ప్రభావం చూపుతుంది. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత, నేటి నవ భారత దేశం ప్రపంచంలోని అగ్రశ్రేణి శక్తివంతమైన దేశాలలో ఒకటిగా ఎదిగింది. మరోవైపు, 78 సంవత్సరాలుగా భారతదేశాన్ని నాశనం చేయడానికి ప్రయత్నిస్తున్న పాకిస్తాన్ రెండు ముక్కలైంది, ఇప్పుడు అనేక ముక్కలుగా విడిపోతుంది మరియు స్వయంగా నాశనమవుతుంది. అప్పటి వరకు అది తన దుర్బుద్ధిని విడిచిపెట్టదు.

## కంచ గచ్చిబౌలి భూముల కేసు

### సుప్రీం కీలక వ్యాఖ్యలు

**మహా :** కంచ గచ్చిబౌలి భూముల కేసులో దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీం కోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. దీనిపై గురువారం విచారణ జరిపిన ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బి.ఆర్ గవాయ్ ధర్మాసనం కంచ గచ్చిబౌలి భూముల్లో అడవులను పునరుద్ధరించాలని మరో మారు స్పష్టం చేసింది. పర్యావరణ పరిరక్షణకు చర్యలు తీసుకోకపోతే సీఎస్‌తో సహా అధికారులు అక్కడే ఏర్పాటు చేయబోయే తాత్కాలిక జైలుకు వెళతారని సీజేఐ జస్టిస్ బీఆర్ గవాయ్ స్పష్టం చేశారు. కాగా సీఈసీ దాఖలు చేసిన అఫిడవిట్‌పై కౌంటర్ వేసేందుకు కొంత సమయం కావాలని తెలంగాణ ప్రభుత్వం సుప్రీం కోర్టును కోరింది. దీంతో జులై 23వ తేదీలోపు గతంలో ఉన్నట్లుగా అక్కడ పర్యావరణాన్ని పునరుద్ధరించాలని సుప్రీం ధర్మాసనం పేర్కొంటూ తదుపరి విచారణ జులై 23 వ తేదీకి వాయిదా వేసింది. అలాగే విద్యార్థులపై తెలంగాణ ప్రభుత్వం దాఖలు చేసిన కేసులను ఉపసంహరించుకోవాలంటూ దాఖలైన ఐఏను సుప్రీంకోర్టు త్రోసిపుచ్చింది. ఆ విషయంలో ప్రత్యేకంగా మరో పిటీషన్‌ను దాఖలు చేయాలని, ఈ కేసులో కలపకూడదని ధర్మాసనం స్పష్టం చేసింది. గత విచారణ సందర్భంగా పర్యావరణ వన్యప్రాణుల రక్షణకు ఎలాంటి చర్యలు తీసుకుంటారో చెబుతూ.. నాలుగు వారాల్లోగా అఫిడవిట్ దాఖలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వానికి సుప్రీంకోర్టు ఆదేశించింది. అప్పటివరకు యథాస్థితి కొనసాగించాలని పేర్కొంది. ఈలోగా ఒక్క చెట్టు కూడా నరకడానికి ఒప్పుకోమని స్పష్టం చేసింది. గత విచారణ సందర్భంగా వందల ఎకరాలను ఎలా పునరుద్ధరణ చేస్తారో చెప్పాలంది. ఈ క్రమంలో గత విచారణ సందర్భంగా కంచ గచ్చిబౌలి భూముల గురించి సుప్రీం కోర్టుకు సీఈసీ మధ్యంతర నివేదికను అందజేసింది. కాగా సీజేఐగా జస్టిస్ గవాయ్ బాధ్యతలు చేపట్టిన తర్వాత తొలి కేసు ఇదే. విచారణ ప్రారంభంలోనే వివరాలను పరిశీలించిన సీజేఐ తెలంగాణ ప్రభుత్వంపై ఘాటు వ్యాఖ్యలు చేశారు. ఇష్టానుసారంగా డజన్ల కొద్దీ బుల్డోజర్లతో చెట్లు తొలగించేందుకు వినియోగించారని, ఇదంతా ముందస్తు పథకం ప్రకారమే చేసినట్టుగా ఉందని ఆగ్రహం వ్యక్తం చేశారు. పర్యావరణ అనుమతులు తీసుకున్నారా.. లేదా అన్నది స్పష్టం చేయాలన్నారు. జరిగిన నష్టాన్ని పూడ్చేందుకు తీసుకునే చర్యలను స్పష్టంగా చెప్పాలని జస్టిస్ గవాయ్ అన్నారు. కాగా కంచ గచ్చిబౌలి భూముల్లో ప్రస్తుతం ఎలాంటి పనులు జరగడం లేదని ప్రభుత్వం తరపు న్యాయవాది సింఘ్వీ న్యాయస్థానానికి తెలిపారు.




## ట్రంప్ మాటను లెక్కని చేయని యాపిల్

## భారత్‌లో ప్లాంట్

**మహా:** అమెరికా అధ్యక్షుడు ట్రంప్, యాపిల్ బాస్ టిమ్ కుక్ లకు మధ్య వార్ నడుస్తోంది. ఇండియాలో యాపిల్ ప్లాంట్ పెట్టొద్దని దోహాలో యాపిల్ కంపెనీ సీఈవో టిమ్ కుక్ కు ట్రంప్ కండిషన్ పెట్టారు. కానీ దానిని వారు ఖాతరు చేయలేదని తెలుస్తోంది. ఇండియాలో యాపిల్ ప్లాంట్ పెట్టడానికే టిమ్ కుక్ మొగ్గు చూపుతున్నట్టు తెలుస్తోంది. ఈ మేరకు భారత ప్రభుత్వానికి ఆయన హామీ ఇచ్చినట్టు కూడా చెబుతున్నారు. ఇండియాలో పెట్టుబడులు పెడతామని, అందులో ఎలాంటి మార్పులు ఉండవని భారత ప్రభుత్వానికి యాపిల్ కంపెనీ చెప్పినట్లు తెలుస్తోంది.

**భారత్ లో పెట్టుబడులతో లాభాలు**

అయితే భారత్ లో యాపిల్ భవనాలు నిర్మించడం ఇష్టం లేదని ట్రంప్..టిమ్ కుక్ కు చెప్పారు. భారత్‌లో ఐఫోన్లను తయారు చేయవద్దని యాపిల్ సంస్థ సీఈవో టిమ్‌కుక్‌కు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సూచించారు. యాపిల్ ఐఫోన్లను భారత్‌లో తయారు చేయడం తనకు ఇష్టం లేదనీ, అత్యంత టారిఫ్‌లు విధించే దేశాల్లో భారత్ ఒకటని టిమ్‌కుక్‌కు చెప్పినట్లు ట్రంప్ తెలిపారు. కానీ భారతదేశంలో ప్లాంట్ పెడితేనే మంచిదని టిమ్ కుక్ భావిస్తున్నారు. స్మార్ట్ ఫోన్ ఉత్పత్తి రంగంలో భారతదేశం ఒక ముఖ్య





పాత్రధారిగా మారిందని..కంపెనీలు భారతదేశంలో తయారీ విలువను గుర్తిస్తే, వారు ఆ మార్గంలోనే కొనసాగుతారని ఆయన చెప్పినట్లు తెలుస్తోంది. జూన్ త్రైమాసికం నుండి అమెరికాలో అమ్ముడైన ఐఫోన్లలో ఎక్కువ భాగం 'భారతదేశంలోనే తయారవుతాయని తెలిపారు. అందుకే ట్రంప్ చెప్పినా కూడా భారతదేశంలో పెట్టుబడి ప్రణాళికలను మార్చే ఆలోచన లేదని యాపిల్ కంపెనీ చెబుతోందని తెలుస్తోంది. ప్రస్తుతం భారత్‌లో యాపిల్‌కు తమిళనాడులో రెండు, కర్ణాటకలో ఒక తయారీ కేంద్రాలున్నాయి. గత ఆర్థిక సంవత్సరంతో పోలిస్తే ఈసారి ఐఫోన్ల అసెంబ్లింగ్ 60శాతం పెరిగింది. మరో రెండు ప్లాంట్లను ఏర్పాటు చేయాలని ఆ సంస్థ యోచిస్తోంది.

## కాల్పుల విరమణ కంటిన్యూ

### భారత్ -పాక్ డీజీఎంవోల నిర్ణయం

**మహా :** కాల్పుల విరమణపై ఇండియా పాకిస్థాన్ కీలక నిర్ణయాలు తీసుకున్నాయి. డీజీఎంవోల మధ్య కుదిరిన అవగాహనను కొనసాగించాలని గురువారం నిర్ణయం తీసుకున్నాయి. ఉద్రిక్తతలు తగ్గించే చర్యలు కొనసాగించాలని ఇరు దేశాల డీజీఎంవోలు నిర్ణయం తీసుకున్నారు. ఇదిలా ఉంటే పహల్గామ్ ఉగ్రదాడి తరవాత భారత్ పాకిస్థాన్ లోని ఉగ్రశిబిరాలపై మిస్సైల్ దాడి చేసింది. దీంతో ఆ శిబిరాలు నేలమట్టం అవ్వడంతో పాటూ పెద్దసంఖ్యలో ఉగ్రవాదులు కన్నుమూశారు. భారత్ ఉగ్రవాదులపై దాడి చేసినప్పటికీ పాకిస్థాన్ మాత్రం కవ్వింపు చర్యలకు పాల్పడుతూ సామాన్యులపైకి, ఇండియాలోని ఆర్మీ స్థావరాలపైకి దాడులు ప్రారంభించింది. దీంతో ఇరు దేశాల మధ్య యుద్ధవాతావరణం నెలకొంది. రెండు దేశాల మధ్య వివాదం తారాస్థాయికి చేరుకుంది. యుద్ధం వస్తుందా అన్న స్థాయిలోకి వెళ్లింది. చివరికి అమెరికా మధ్యవర్తిత్వం వహించడంతో రెండు దేశాలు చర్చించుకుని శాంతించాయి.ఈ నేపథ్యంలోనే చర్చలు జరుగుతున్నాయి.



మహా పత్రిక
ANN తెలుగు
శుక్రవారం, హైదరాబాద్ | 16-05-2025
WWW.MAHAADAILY.COM

# సరస్వతి పుష్కరాలు ఆరంభం

## ఏ మార్గాల్లో.. సరస్వతీ స్నానానికి వెళ్లాలంటే

**సరస్వతి నది పుష్కరాలు గురువారం ప్రారంభమయ్యాయి. గురుడు, బృహస్పతి మిథున రాశిలో ప్రవేశిస్తున్న సందర్భంలో విశ్వంలో ఉన్న సమస్త తీర్థాలు, మూడు కోట్ల దేవతలు అంతర్వాహినిగా ప్రవహిస్తున్న సరస్వతి నదిలోకి ప్రవేశిస్తాయి. ఈ సమయంలో ఒక్కసారి సరస్వతి నదిలో స్నానాలు చేస్తే సమస్త పాపాలు తొలగిపోవడంతో పాటు సకల విద్యలు ప్రాప్తిస్తాయి. అయితే సరస్వతి నది ఉన్న జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని కాళేశ్వరం ఆలయానికి ఎలా వెళ్లాలో తెలుసా?**

- మహా స్పెషల్

### ఏ మార్గాల్లో కాళేశ్వరం చేరుకోవచ్చు?

ఇవీ రూట్లు: కరీంనగర్ నుంచి సుల్తానాబాద్, పెద్దపల్లి, గోదావరిఖని, ఇందారం క్రాస్ రోడ్డు, జైపూర్, చెన్నూరు, సిరోంచ(మహారాష్ట్ర) మీదుగా కాళేశ్వరానికి చేరుకోవచ్చు. కరీంనగర్ నుంచి 133 కిలోమీటర్ల దూరం ఉంటుంది. రెండో మార్గంలో కరీంనగర్ నుంచి కాళేశ్వరం వెళితే 135 కిలోమీటర్ల దూరం ఉంటుంది. కరీంనగర్ నుంచి సుల్తానాబాద్, పెద్దపల్లి, మంథని, కాటారం, మహదేవ్‌పూర్ మీదుగా కాళేశ్వరం చేరుకోవచ్చు. ఆర్టీసీ కరీంనగర్ రీజియన్ నుంచి ప్రతి అరగంటకు ఒక బస్సును నడుపుతోంది.

హైదరాబాద్ నుంచి ఘట్‌కేసర్ ఓఆర్ఆర్, భువనగిరి, జనగామ, వరంగల్ బైపాస్ మీదుగా గుడెప్పాడ్ క్రాస్ రోడ్డు, పరకాల, భూపాలపల్లి, కాటారం, మహదేవ్‌పూర్ మీదుగా కాళేశ్వరం చేరుకోవచ్చు. 267 కిలోమీటర్లు ఉంటుంది కాళేశ్వరానికి. ఆర్టీసీ పుష్కరాలకు వచ్చేవారి కోసం హైదరాబాద్ నుంచి నేరుగా కాళేశ్వరానికి ప్రత్యేక బస్సులను నడుపుతోంది. నేరుగా బస్సులు లేనివారు హనుమకొండకు చేరుకుంటే ప్రతి ఐదు నిమిషాలకు ఒకటి చొప్పున కాళేశ్వరానికి బస్సులను వరంగల్ రీజియన్ నడుపుతోంది

### రైలు ప్రయాణం

రైలులో ప్రయాణం చేయదల్చుకున్న వారు హైదరాబాద్, సికింద్రాబాద్, కాచిగూడ నుంచి వరంగల్, కాజీపేటకు చేరుకొని ఇక్కడి నుంచి రోడ్డు మార్గంలో కాళేశ్వరం చేరుకోవచ్చు.

ఆదిలాబాద్ నుంచి కాళేశ్వరానికి 227 కిలోమీటర్ల దూరం ఉంటుంది. ఇక్కడి నుంచి ఉట్నూరు, లక్షెట్టిపేట, మంచిర్యాల, శ్రీరాంపూర్, జైపూర్, చెన్నూరు, సిరొంచ(మహారాష్ట్ర) మీదుగా కాళేశ్వరం చేరుకోవచ్చు.

ఖమ్మం నుంచి కాళేశ్వరానికి 225 కిలోమీటర్లు దూరం ఉంటుంది. ఖమ్మం నుంచి మరిపెడ, తొర్రూరు, వర్ధన్నపేట, వరంగల్, గూడెప్పాడ్ క్రాస్, పరకాల, భూపాలపల్లి, మహదేవ్‌పూర్, కాళేశ్వరం చేరుకోవచ్చు.

ఖమ్మం నుంచి మహబూబాబాద్, నర్సంపేట, మల్లంపల్లి, రేగొండ, భూపాలపల్లి, మహదేవ్‌పూర్, కాళేశ్వరం చేరుకోవచ్చు. ఈ మార్గం 221 కి.మీ. దూరం ఉంటుంది.

ఖమ్మం వైపు నుంచి రైలు మార్గంలో రావాలనుకునే భక్తులు వరంగల్ వరకు రైలులో వచ్చి అక్కడి నుంచి బస్సుల్లో, వాహనాల్లో కాళేశ్వరం చేరుకోవాలి.

ఏపీ విజయవాడ, విశాఖపట్నం, గుంటూరు నుంచి వచ్చే భక్తులు వరంగల్ వరకు రైలులో వచ్చి అక్కడ నుంచి భూపాలపల్లి మీదుగా రోడ్డు మార్గంలో కాళేశ్వరం చేరుకోవచ్చు.

మహారాష్ట్రలోని గడ్చిరోలి నుంచి కాళేశ్వరానికి 250 కిలోమీటర్ల దూరం ఉంటుంది. గడ్చిరోలి నుంచి అహిర్, అష్టి, సిరొంచ మీదుగా కాళేశ్వరం చేరుకోవచ్చు.

ఛత్తీస్‌గఢ్ రాష్ట్రంలోని బీజాపూర్ నుంచి కాళేశ్వరానికి 122 కిలోమీటర్లు దూరం ఉంటుంది. ఛత్తీస్‌గఢ్‌లోని బీజాపూర్, దంతెవాడ నుంచి రావాలనుకునే భక్తులు భూపాలపట్నం, అసరెల్లి, అంకిసా, సిరోంచ (మహారాష్ట్ర), మీదుగా కాళేశ్వరం చేరుకోవచ్చు.


### తెలంగాణలో తొలిసారి

తెలంగాణలోనే కాకుండా ఇతర రాష్ట్రాల్లోనూ ఈ పుష్కరాలను నిర్వహిస్తుంటారు. బద్రినాథ్‌కు సమీపంలో ఉన్న మనా గ్రామంలో సరస్వతి నదిని చూడొచ్చు. ఇది కొంత దూరం ప్రవహించి.. అలకనంద నదిలో కలిసిపోతుంది. ప్రయాగ్‌రాజ్‌లో గంగా, యమునా నదులు కలిసే చోట అంతర్వాహినిగా వచ్చి చేరుతుంది. ఈ త్రివేణి సంగమం జరిగే చోటే సరస్వతి పుష్కరాలు నిర్వహిస్తుంటారు. అలాగే ద్వాదశ జ్యోతిర్లింగాల్లో ఒకటైన గుజరాత్‌లోని సోమనాథ్ ఆలయం, రాజస్థాన్‌లోని పుష్కర్ ప్రాంతంలోని బ్రహ్మ ఆలయం, మధ్యప్రదేశ్‌లోని బేడాఘాట్ వద్ద ఈ పుష్కరాలు జరుగుతుంటాయి. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో 2013లో ఈ పుష్కరాలు జరిగాయి. తెలంగాణ ఏర్పడిన తర్వాత ఇదే తొలిసారి.

### చారిత్రక, ఆధ్యాత్మిక ప్రాముఖ్యత..

సరస్వతీ నది ఒకప్పుడు హరప్పా నాగరికతకు జీవనాధారంగా ఉండేదని ఆర్కియాలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా అధ్యయనాలు సూచిస్తున్నాయి. నాటి ప్రజలు ఈ నదిని జ్ఞాన దేవతగా పూజించారు. సరస్వతి నది పుష్కరాలు భక్తులకు ఆధ్యాత్మిక శుద్ధిని, మోక్షాన్ని అందిస్తాయని నమ్మకం. పుష్కరాల సందర్భంగా లక్షలాది మంది భక్తులు తరలి వచ్చి ఈ నదిలో పవిత్ర స్నానం ఆచరిస్తారు.







# జగ్గారెడ్డి వ్యాఖ్యలపై భగ్గుమన్న బీజేపీ నేతలు

- ఖబర్దార్ జగ్గారెడ్డి ఈటల రాజేందర్ పై ఇలాంటి వ్యాఖ్యలు చేస్తే నాలుక చీరేస్తాం
- బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎర్రబెల్లి ప్రదీప్ రావు



**వరంగల్ మహా;** అందాల పోటీలో పాల్గొంటున్న ప్రపంచ సుందరిమణుల పర్యటన కోసం ప్రజా ధనాన్ని వృధా చేస్తూ పేద ప్రజల పొట్ట గొడుతున్నారని, ఈ సందర్భంగా చిరు వ్యాపారుల సముదాయాలను కూల్చేస్తున్న కాంగ్రెస్ పార్టీకి ప్రజలు తగిన బుద్ధి చెబుతారని ఎర్రబెల్లి ప్రదీప్ రావు అన్నారు. గురువారం వరంగల్ నగరం ఓ సిటీ లోని ఎర్రబెల్లి ప్రదీప్ రావు క్యాంపు కార్యాలయంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, జిల్లా సీనియర్ నాయకులు, ముఖ్య నాయకులతో కలిసి మీడియా సమావేశం ఏర్పాటు చేశారు.

**ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎంపీ**

ఈటల రాజేందర్ ప్రజల చేత 7 సార్లు ఎన్నుకోబడి జనం మెచ్చిన నాయకుడిగా గుర్తింపు పొంది, కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అవినీతిని అక్రమాలను రాష్ట్ర ముఖ్యమంత్రిని ప్రశ్నిస్తే ఆ ప్రశ్నలకు జవాబు ఇవ్వలేక జగ్గారెడ్డి అనే పేడ్ ఆర్టిస్ట్ ఊరు కుక్కల పదవి కోసం విచ్చలవిడిగా నోటికి ఏది వస్తే అది మాట్లాడుతున్నాడు, జగ్గారెడ్డి నీకు ఏమైనా బుద్ధి ఉందా? టీపీసీసీ పదవి కోసం రేవంత్ రెడ్డి ని ఎన్ని మాటలు అన్నావో నీకు గుర్తుందా? అదే ఇప్పుడు పదవి కోసం రేవంత్ రెడ్డి మెప్పుకోసం ఇలాంటి వ్యాఖ్యలు మా నాయకుడి పై చేస్తే బిజెపి కార్యకర్తలు, నాయకులు, నిన్ను బయట కూడా తిరుగనీయకుండా చేస్తారని జగ్గారెడ్డి ఖబర్దార్ అని హెచ్చరించారు. అసలే దేశమంతా యుద్ధ వైపు చూస్తుంటే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మాత్రం ప్రపంచ సుందరి మణులకు కోసం ప్రజాధనంతో ఏర్పాట్లు చేస్తున్నది. ముఖ్యంగా ప్రపంచ సుందరీమణులు జిల్లా పర్యటన కోసం వస్తే వరంగల్ తూర్పు నియోజకవర్గంలో చిరు వ్యాపారస్తుల వ్యాపార సముదాయాలను కాంగ్రెస్ పార్టీ ధ్వంసం చేసి వారి పొట్ట గొడుతూ వారి ఉపాధిని సర్వనాశనం చేసిన కాంగ్రెస్ పార్టీ, వారికి ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్న ఇలాంటి పనులను ప్రోత్సహించరాదని, ఇంత జరిగినా స్థానిక మంత్రి పట్టి పట్టనట్లుగా వ్యవహరిస్తూ పేద ప్రజలకు అన్యాయం జరిగిన ఏ మంత్రం చలనం లేకుండా నియోజకవర్గాన్ని పట్టించుకోకుండా మంత్రి పదవిని కాపాడుకుంటూ, పోలీస్ బలగాలని ఉపయోగించుకుంటూ వారి సొంత పనులకు వాడుకుంటున్నారని మండిపడ్డారు. ఈ విధంగా కాంగ్రెస్ పార్టీ నమ్మి ఓటేసిన పేద ప్రజలకు అన్యాయం చేయాలని చూస్తే ప్రజలే బుద్ధి చెబుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు మాజీ మేయర్ డాక్టర్ రాజేశ్వరరావు, మాజీ పార్లమెంట్ సభ్యులు సీతారాం నాయక్, మాజీ శాసనసభ్యులు వన్నాల శ్రీరాములు, ఆరూరి రమేష్, ఎస్సీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు కొండేటి శ్రీధర్, బిజెపి సీనియర్ నాయకులు కొరబోయిన రాజ యాదవ్, మంద ఐలయ్య , నరహరి వేణుగోపాల్ రెడ్డి, వంగాల సమ్మిరెడ్డి, కాళీ ప్రసాద్, కుసుమ సతీష్, డాక్టర్ వన్నాల వెంకటరమణ, రత్నం సతీష్ షా, మల్లాడి తిరుపతి రెడ్డి, తాబేటి వెంకట్ గౌడ్, బిజెపి సీనియర్, ముఖ్య నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

# సంస్కృతి పేరుతో విదేశీయుల కాళ్ళు కడిగించడం సిగ్గుచేటు

## వరంగల్ బిజెపి జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్



**వరంగల్ మహా:** ఇది తెలంగాణ మహిళల ఆత్మ గౌరవానికి జరిగిన ఘోరమైన అవమానం అని తెలంగాణ మహిళలతో ప్రపంచ సుందరీమణుల కాళ్ళు కడిగించిన తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం పై వరంగల్ జిల్లా బిజెపి అధ్యక్షులు గంట రవికుమార్ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు.

**ఉమ్మడి వరంగల్ జిల్లాలో...**

కొండా సురేఖ, సీతక్క స్థానిక మంత్రులుగా ఉన్న ఓరుగల్లులో విదేశీ మహిళల కాళ్లు కడిగిన తర్వాత టవల్స్‌తో వారి కాళ్ళు తుడిపించడం తెలంగాణ పరువు తీసిన కాంగ్రెస్ ప్రభుత్వంగా చరిత్రలో నిలిచిపోతుందని అన్నారు. రాణి రుద్రమదేవి, సమ్మక్క సారక్కలు, చాకలి ఐలమ్మ లాంటి వీరవనితలు పుట్టిన నేల ఓరుగల్లు అని కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ మహిళలతో పాటు, దేశంలోని మహిళ లోకాన్ని ప్రపంచం ముందు అవమానపరిచింది. కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర ఆడబిడ్డల ఆత్మగౌరవాన్ని తాకట్టు పెట్టిందని తెలంగాణ ఆడపడుచులతో మిస్ వరల్డ్ పోటీదారుల కాళ్లు కడిగించడం తువ్వాలతో తుడిపించడం అవమానకరమైన దుర్మార్గమైన అత్యంత హేయమైన చర్య అని యావత్ తెలంగాణ మహిళా లోకానికి కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. మహిళలను కోటీశ్వరులను చేస్తామని తమ కాళ్ళ మీద తాము నిలబడేలా మహిళల ఆత్మగౌరవాన్ని పెంచుతామని గొప్పగా చెప్పే ప్రభుత్వం విదేశీయుల కాళ్లు కడిగించడం ద్వారా ఈ సమాజానికి ఏటువంటి సంకేతాలు ఇచ్చారని దీనిని యావత్తు సమాజం ఖండిస్తుందని అన్నారు.

# ఉద్యోగులు ప్రజల మన్ననలు పొందాలి

## కాంగ్రెస్ పార్టీ నాయకుడు తాండ్ర శ్రావణ్ రెడ్డి



**షాద్ నగర్, మహా:** ప్రభుత్వ ఉద్యోగులు ప్రజల మన్ననలు పొందుతూ విధి నిర్వహణలో ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని కాంగ్రెస్ పార్టీ నాయకుడు తాండ్ర శ్రావణ్ రెడ్డి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల పశు సంవర్ధక శాఖలో ఖాళీలను భర్తీ ప్రక్రియ నిర్వహించిందన్నారు. ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ సహకారంతో మండలంలోని ఎక్లాస్ ఖాన్ పేట, కొండారెడ్డి పల్లి, పాపిరెడ్డి గూడ గ్రామాల్లో ఉన్న పశు వైద్య ఉప కేంద్రాలకు రాష్ట్ర ప్రభుత్వం సిబ్బంది నియమించిందని ఆయన అన్నారు. పాపిరెడ్డి గూడ గ్రామంలో ఉన్న పశు వైద్య ఉప కేంద్రంలో గురువారం లైవ్ స్టాక్ అసిస్టెంట్ గా స్వప్న విధుల్లో చేరారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకుడు తాండ్ర శ్రావణ్ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ... రైతులకు అందుబాటులో ఉండాలన్నారు. విధి నిర్వహణలో అవినీతికి ఆస్కారం లేకుండా ఉపకేంద్రం పరిధిలోని గ్రామాలలో పాడి రైతులకు ఎల్లవేళలా అందుబాటులో ఉండాలని ఆయన అన్నారు. ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ పాడి పరిశ్రమ అభివృద్ధి కోసం, రైతుల కోసం కృషి చేస్తున్నారని అన్నారు. అందులో భాగంగానే మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు పశు వైద్య సిబ్బందిని కేటాయించేందుకు కృషి చేశారని ఆయన గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో శివయ్య, అబ్బి సుందరయ్య, యాదయ్య, కాంగ్రెస్ పార్టీ మహిళా కమిటీ మండల అధ్యక్షురాలు రాణి, రవీందర్, ఆంజనేయులు, సత్యం గౌడ్, రామస్వామి, రామచందర్, బిక్షపతి, కృష్ణయ్య, శ్రీను, నర్సింలు తదితరులు పాల్గొన్నారు..

# కృష్ణ కళాశాల నూతన భవనానికి శంకుస్థాపన చేసిన మంత్రి

## పలు కార్యక్రమాల్లో పాల్గొన్న మంత్రి కొండా సురేఖ



**వరంగల్ మహా;** వరంగల్ నగరంలోని 27 వ డివిజన్ కృష్ణ కాలనీ లో సి ఎస్ ఆర్ నిధుల తో (అరవిందో ఫార్మా కంపెనీ వారి సహకారం తో) రూ.5 కోట్ల అంచనా వ్యయం తో నిర్మించనున్న కృష్ణ ప్రభుత్వ జూనియర్ కళాశాల(బాలికల) నూతన భవనానికి కృష్ణ కాలనీలో పలు అభివృద్ధి పనులకు రాష్ట్ర అటవీ దేవాదాయ పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ కొబ్బరికాయలు కొట్టి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి సురేఖ ఉత్తమ శ్రేణి విద్యార్థులను శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమం లో నగర మేయర్ గుండు సుధారాణి, వరంగల్ జిల్లా కలెక్టర్ డా.సత్య శారద, కార్పొరేటర్లు చింతాకుల అనిల్ కుమార్, కావేటి కవిత, బస్వరాజు కుమారస్వామి, సురేష్ జోషి, అరబిందో ఫార్మా డైరెక్టర్ సదానంద రెడ్డి, తదితరులు పాల్గొన్నారు. అనంతరం ఉర్సు గుట్ట సమీపం లోని నాని గార్డెన్స్ లో గురువారం ఓరుగల్లు శివ శక్తుల సంక్షేమ సంఘం ఆధ్వర్యం లో ఏర్పాటు చేసిన చౌదరి బిరుదాంకిత కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మంత్రి కొండ సురేఖ హాజరై శివ శక్తులను ఉద్దేశించి ప్రసంగించారు. తదనంతరం శివ శక్తులకు చౌదరి బిరుదాంకిత సన్మాన పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ట్రాన్స్ జెండర్ల సంఘం అధ్యక్షురాలు లైలా శివ సత్తులు, కార్పొరేటర్లు, తదితరులు, పాల్గొన్నారు.

# ప్రజల రుణం కార్యకర్తల కష్టాన్ని ఎన్నటికీ మర్చిపోను

- కష్టపడ్డ ప్రతి కార్యకర్తను కంటికి రెప్పలా కాపాడుకుంటా
- 2017కు ముందు నుంచి పార్టీ మారకుండా కాంగ్రెస్ పార్టీ లో కష్టపడ్డ వారికే జిల్లా పదవులు
- వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు

**వరంగల్, మహా;** వర్ధన్నపేట టౌన్ లోని ఏబీఎస్ గార్డెన్స్ నందు వర్ధన్నపేట టౌన్, వర్ధన్నపేట, పర్వతగిరి మండలాల 3, 14, 43, డివిజన్ల నాయకలతో కలిసి వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు కాంగ్రెస్ పార్టీ సంస్థాగత నిర్మాణ సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా టీపీసీసీ అబ్జర్వర్ అమర్ అలీ ఖాన్, మేడి రవిచంద్ర,



వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ, పాల్గొని కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు.

**ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ**

ప్రజల రుణం కార్యకర్తల కష్టాన్ని మర్చిపోను అని, కష్టపడ్డ ప్రతి కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటానని అన్నారు. నియోజకవర్గంలో రాబోయే కాంగ్రెస్ పార్టీ కమిటీ కమిట్మెంట్ తో పనిచేసే నాయకత్వాన్ని ప్రోత్సహిస్తుందని కాంగ్రెస్ పార్టీయే నా గ్రూపు అని తెలిపారు. సమర్ధ నాయకత్వం ద్వారానే పార్టీ బలోపేతం అవుతుందని, ప్రజలకు కార్యకర్తలకు సేవ చేసే నాయకత్వాన్ని ఎంపిక చేయండి అని అన్నారు. కాంగ్రెస్ పార్టీలో పదవైన, ప్రజా ప్రతినిధి పదవి అయినా పార్టీకి ప్రజలకు సేవ చేయాలని, బాధ్యతగా నిర్వహించే నాయకత్వాన్ని ప్రోత్సహించాలన్నారు. గ్రూపులు పెట్టవద్దని, కష్టపడ్డ కార్యకర్తకు పార్టీ గుర్తింపు లభిస్తుందని అన్నారు. 2017కు ముందు నుండి పార్టీ మారకుండా కాంగ్రెస్ పార్టీ లో కష్టపడ్డ వారికి బ్లాక్ అధ్యక్షులు, మండల, వార్డు, గ్రామ అధ్యక్షులను ఎంపిక చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు మాజీ ప్రజాప్రతినిధులు, జిల్లా, బ్లాక్, మండల, డివిజన్ వివిధ అనుబంధ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# నేరస్థులను పట్టుకోవడంలో ఫింగర్ ప్రింట్ విభాగం కీలకం

## వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్

**హన్మకొండ మహా;** సంఘటన జరిగిన ప్రదేశంలో నేరస్థుల అనవాళ్ళను గుర్తించి వారిని పట్టుకొవడంలో ఫింగర్ ప్రింట్ విభాగం ఎంతో కీలకంగా పనిచేస్తుందని వరంగల్ పోలీస్ కమిషనర్ తెలిపారు. రాష్ట్ర ఫింగర్ ప్రింట్ విభాగం మంజూరు చేసిన అత్యాధునిక పరికరాలను వరంగల్ పోలీస్ కమిషనర్ చేతుల మీదుగా స్టేషన్ సిబ్బందికి గురువారం అందజేశారు. దేశంలోనే తొలిసారిగా తెలంగాణ ఫింగర్ ప్రింట్ విభాగం అధ్వర్యంలో నూతనంగా ఆటోమెటెడ్ మల్టీమోడల్ ఫ్రింగర్ ప్రింట్ ఐడెంటీఫికేషన్ సిస్టం పరిజ్ఞానాన్ని వినియోగించుకోని వ్రేలి ముద్రలతో పాటు నిందితులకు సంబందించిన కంటి కనుపాపలు, ముఖాలతో పాటు పాదముద్రలను సేకరించి నూతన పరిజ్ఞానం ద్వారా వీటిని భద్రపర్చడం జరుగుతుంది. ఇందుకొసం ఫింగర్ ప్రింట్ విభాగం మొదట విడతగా తొమ్మిడి పోలీసు స్టేషన్లకు జారీచేసిన పరికరాలను వరంగల్ పోలీస్ కమిషనర్ చేతుల మీదుగా పోలీస్ స్టేషన్ సిబ్బందికి అందజేయడం జరిగింది. ఈ నూతన టెక్నాలజీ వినియోగంపై వరంగల్



పోలీస్ కమిషనరేట్ పరిధిలో ఫింగర్ ప్రింట్ అధికారులు సిబ్బందికి పూర్తి స్థాయిలో శిక్షణ అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ దేశంలో ఎక్కడ లేనివిధంగా నూతనంగా అందుబాటులోకి తీసుకవచ్చిన టెక్నాలజీని వినియోగించడంలో అధికారులు, సిబ్బంది నిష్ణాతులు కావాలని, స్టేషన్ అధికారులు సేకరించిన సమచారం ద్వారా నిందితులను గుర్తించడం చాలా సులభమవుతుందని వరంగల్ పోలీస్ కమిషనర్ తెలిపారు. ఈ కార్యక్రమములో వరంగల్ పోలీస్ కమినరేట్ ఫింగర్ ప్రింట్ ఇన్‌స్పెక్టర్లు రాజ్‌కుమార్, శ్రీధర్, రాజశేఖర్ పాల్గోన్నారు.

# నియోజకవర్గంలో ప్రతి కాలానికి రోడ్డు వేసే బాధ్యత నాది

## అంతర్గత రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే, కమీషనర్

**హన్మకొండ మహా;**

వరంగల్ పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని ప్రతి కాలనీల అభివృద్ధికి కృషి చేస్తానని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. గురువారం రోజున 10వ డివిజన్ కాపువాడ పి టి సీ పాఠశాల ఆవరణలో 15వ ఆర్థిక సంఘ నిధులు రూ. 25 లక్షలతో అంతర్గత రోడ్డు నిర్మాణం కోసం గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కమిషనర్ అశ్విని తనాజీ వాకడే తో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా కాలానిలో పర్యటించి సమస్యలను పరిశీలించారు. శితిలావస్థలో ఉన్న పాత భవనాన్ని కూల్చి వేయాలని అధికారులకు ఆదేశించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రానున్న రోజుల్లో ప్రతి బస్తీ/కాలనీలను అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని, సైడ్ డ్రైన్, అంతర్గత



రోడ్ల నిర్మాణం కోసం ప్రజలు కూడా అధికారులకు సహకరించగలరని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక డివిజన్ కార్పొరేటర్, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ తోట వెంకటేశ్వర్లు, మాజీ కార్పొరేటర్ నాసిమ్ జాన్, డివిజన్ అధ్యక్షులు కుమార్ యాదవ్, నాయకులు మామిడిశెట్టి సతీష్, పల్లం రమేష్, బొంత రామకృష్ణ, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# వర్షా కాలానికి ముందే ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు పూర్తి చేసుకోవాలి

## ధాన్యం కొనుగోలు కేంద్ర్రాన్ని సందర్శించిన జిల్లా కలెక్టర్

### హనుమకొండ జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య

**హన్మకొండ మహా;** ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను లబ్ధిదారులు వేగవంతంగా వర్షాలు పడక ముందే పూర్తి చేసుకోవాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య అన్నారు. గురువారం హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండల కేంద్రంలోని గోదాంల వద్ద నిర్వహిస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ సందర్శించారు. ఈ ధాన్యం కొనుగోలు కేంద్రం వద్ద ఇప్పుడు వరకు చేపట్టిన ధాన్యం కొనుగోలు, ఈ ధాన్యం కొనుగోలు కేంద్రం పరిధిలో ఎన్ని మిల్లులు ట్యాగ్ అయి ఉన్నాయి, ధాన్యం విక్రయించిన రైతుల ఖాతాలకు డబ్బులు జమ అవుతున్నాయా, ధాన్యం కొనుగోలు కేంద్రం వద్ద ఇంకా ఎన్ని గన్నీ బ్యాగులు ఉన్నాయి, ఒక్కో గన్ని బ్యాగుకు ఎంత ధర పడుతుందనే వివరాలను అధికారులు, నిర్వాహకులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియకు సంబంధించి కలెక్టర్ పలు సూచనలు చేశారు. ఇదే మండలంలోని వీర నారాయణపూర్ లో తొలి విడత మంజూరైన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ గ్రామానికి చెందిన లబ్ధిదారులు సౌందర్య, సుశీల ఇండ్ల నిర్మాణానికి మెటీరియల్ను ఎక్కడినుండి తీసుకు వస్తున్నారు, ఇప్పటివరకు ఇంటి నిర్మాణానికి ఎంత ఖర్చయిందని, ఎప్పటి వరకు పూర్తి చేస్తారని, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం ఒకే రేటు ప్రకారం చేస్తున్నారా లేదా అని లబ్ధిదారులతో మాట్లాడి కలెక్టర్ తెలుసుకున్నారు. అదేవిధంగా గ్రామంలో ఇప్పటివరకు ఎన్ని ఇండ్లు బేస్ మెంట్ లెవెల్ వచ్చాయని, ఆ దశకు వచ్చిన వాటికి బిల్లు చెల్లింపు కోసం ఆన్లైన్ చేస్తున్నారా, ఈ గ్రామంలో ఎన్ని ఇండ్లు మంజూరయ్యాయని, ఇంకా మొదలుపెట్టని ఇండ్లను ఎప్పటినుండి ప్రారంభిస్తారని గృహ నిర్మాణ శాఖ డి ఈ సిద్ధార్థ నాయక్ ను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఇందిరమ్మ కమిటీ సభ్యులతోనూ జిల్లా కలెక్టర్ మాట్లాడారు.



అనంతరం ధాన్యం కొనుగోలు, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలపై జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మీడియాతో మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు ప్రక్రియ చివరి దశకు చేరుకుందని, జిల్లాలో ఇప్పటివరకు 80 వేల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసినట్లు తెలిపారు. కొనుగోలు చేసిన ధాన్యానికి రైతులకు దాదాపుగా 150 కోట్ల రూపాయలను చెల్లించినట్లు పేర్కొన్నారు. రెండు వారాలలో మిగిలిన ధాన్యాన్ని కొనుగోలు చేసి మిల్లులకు తరలించనున్నట్లు చెప్పారు. అదేవిధంగా వీరనారాయణపూర్ లో మొదటి దశలో మంజూరైన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు వివిధ దశల్లో ఉన్నాయన్నారు. బేస్మెంట్ లెవెల్ పూర్తిచేసి ఆన్లైన్ అయిన ఇండ్ల నిర్మాణాల లబ్ధిదారులకు బిల్లు చెల్లించడం జరిగిందన్నారు. వివిధ మహిళా వీవో గ్రూపుల ద్వారా లబ్ధిదారులు బేస్మెంట్ లెవెల్ పూర్తి చేసుకునే విధంగా చర్యలు చేపట్టనున్నట్లు పేర్కొన్నారు. మిగతావి కూడా త్వరలో ఇండ్ల నిర్మాణాలను ప్రారంభించేలా చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. కలెక్టర్ వెంట ఇన్చార్జి జిల్లా అదనపు కలెక్టర్ మేన శ్రీను, జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి కొమరయ్య, సివిల్ సప్లై కార్పొరేషన్ మేనేజర్ మహేందర్, ఎంపీడీవో విజయ్ కుమార్, ఇతర అధికారులు, తదితరులు, పాల్గొన్నారు.

# అంకితభావంతో నాణ్యమైన విద్యను అందించాలి

## రానున్న విద్యా సంవత్సరంలో మరిన్ని విభిన్న కార్యక్రమాలు

### జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

**కరీంనగర్, మహా:** ప్రభుత్వ ఉపాధ్యాయులు అంకితభావంతో పనిచేస్తూ మారుతున్న కాలానికి అనుగుణంగా నాణ్యమైన విద్యను విద్యార్థులకు అందించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. ప్రభుత్వ పాఠశాల విద్యను బలోపేతం చేసే కార్యక్రమంలో భాగంగా జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో ప్రభుత్వ ఉపాధ్యాయులకు విభిన్న అంశాలలో ఐదు రోజుల శిక్షణ కార్యక్రమం కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఈ టెక్నో స్కూల్లో నిర్వహిస్తున్నారు. మొదటి దఫాలో 500 మంది ఉపాధ్యాయులకు ఈనెల 13 నుండి 17 వరకు శిక్షణ కొనసాగుతోంది. గురువారం ఈ కార్యక్రమానికి హాజరైన జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ ప్రభుత్వ ఉపాధ్యాయుల పైన బోధనాపరమైన బాధ్యతలే కాకుండా విద్యార్థుల సంరక్షణ బాధ్యతలు కూడా ఉన్నాయని అన్నారు. వృత్తి నిబద్ధత, అంకితభావంతో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని సూచించారు. మారుతున్న కాలానికి అనుగుణంగా నూతన నైపుణ్య మెళకువలు నేర్చుకొని విద్యార్థులకు బోధించాలని తెలిపారు. ఇప్పటికే జిల్లాలో ప్రభుత్వ విద్యార్థుల కోసం అనేక విభిన్న కార్యక్రమాలను అమలు చేస్తున్నామని, రానున్న విద్యా సంవత్సరంలోనూ ఈ కార్యక్రమాలు కొనసాగిస్తూ మరిన్ని కొత్త సేవలను ఆవిష్కరిస్తామని తెలిపారు. ముఖ్యంగా ప్రతి పాఠశాలలో లైబ్రరీ ఉండేలా చూస్తామని వివరించారు. పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం మాట్లాడుతూ విద్యార్థులకు ఉపాధ్యాయులు ఆదర్శంగా నిలవాలని అన్నారు. సమాజంలో జరు




గుతున్న నేరాలు, రక్షణ చర్యల గురించి క్షుణ్ణంగా అవగాహన కలిగి ఉండాలని అన్నారు. తద్వారా విద్యార్థులకు చదువుతోపాటు సంరక్షణ చర్యలను కూడా తెలియజేయవచ్చని, నేరాలు జరగకుండా అరికట్టవచ్చని సూచించారు. నిత్యం విద్యార్థులను గమనిస్తూ చెడుదోవ పట్టకుండా కాపాడాలని, వారిని నిత్యం పలకరిస్తూ విద్యార్థుల్లో అకస్మాత్తుగా కలిగే మార్పులను గమనించాలని తెలిపారు. మాదకద్రవ్యాల బారిన పడకుండా వారిని కాపాడాలని, రోడ్డు భద్రత ట్రాఫిక్ పై అవగాహన పంటివి వారికి కల్పించాలని సూచించారు. ఈ సందర్భంగా ఫోక్సో, యాంటీ డ్రగ్, ట్రాఫిక్, డిజిటల్ అరెస్ట్ వంటి విషయాలపై ఉపాధ్యాయులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి జనార్దన్ రావు, అల్ఫోర్స్ విద్యాసంస్థల చైర్మన్ నరేందర్ రెడ్డి, క్వాలిటీ కోఆర్డినేటర్ అశోక్ రెడ్డి, జిల్లా సైన్స్ అధికారి జైపాల్ రెడ్డి, కోఆర్డినేటర్లు ఆంజనేయులు, నాగేశ్వరరావు పాల్గొన్నారు.

# నకిలీ ఆధార్‌లతో ప్లాట్ రిజిస్ట్రేషన్ కు యత్నం...

## ఆర్టిసి కండక్టర్ ను పట్టుకొని పోలీసులకు అప్పగించిన సబ్ రిజిస్టర్...


### రంగారెడ్డి జిల్లా అబ్దుల్లాపూర్ మెట్ లో ఘటన



**అబ్దుల్లాపూర్ మెట్,మహా:** నకిలీ ఆధార్ కార్డ్ తో ప్లాట్లు రిజిస్ట్రేషన్ కు యత్నించిన ఓ ఆర్టీసీ కండక్టర్ ను సబ్ రిజిస్టర్ పట్టుకొని పోలీసులు అప్పగించిన ఘటన రంగారెడ్డి జిల్లా అబ్దుల్లాపూర్ మెట్ లో చోటు చేసుకుంది. వివరాలలోకి వెళితే నగరంలోని చంపాపేట్ లో నివాసం ఉంటున్న ఆర్టీసీ కండక్టర్ కోసిరేసి భాస్కర్ రెడ్డి మరో ముగ్గురు కురువ శ్రీనివాస్, బోదాసు ఆంజనేయులు, జిల్లపల్లి సంజీవలతో కలిగి నకిలీ ఆధార్ కార్డ్ లు సృష్టించి రెండు ప్లాట్స్ రిజిస్ట్రేషన్ చేసుకునేందుకేజ్ ప్రయత్నించారు. రంగారెడ్డి జిల్లా అబ్దుల్లాపూర్ మెట్ మండలం మజీద్ పూర్ గ్రామ రెవిన్యూ పరిధిలోని సర్వే నంబర్ 36/P లో ఉన్న ఓ వెంచర్ లో 237గజాల ప్లాట్ ను తమ పేరు మీదకు చేయించుకునేందుకు అస్సలు ఓనర్ పేరుపై నకిలీ ఆధార్ కార్డ్ తయారు చేశారు. శ్రీనివాస్ ను ఆ ప్లాట్ ఓనర్ గా చూపిస్తూ భాస్కర్ రెడ్డికి రిజిస్ట్రేషన్ చేసే విధంగా ఆంజనేయులు, సంజీవలని సాక్షులుగా చూపిస్తూ ఆధార్ కార్డ్ లు ప్రిపేర్ చేశారు. రిజిస్ట్రేషన్ కోసం అబ్దుల్లాపూర్ మెట్ సబ్ రిజిస్టర్ వద్దకు వెళ్లగా ఆమె ఆధార్ కార్డ్ లు నకిలీవి అని ఆ ప్లాట్ కు వాళ్లకు సంబంధం లేనట్లు గుర్తించి వారిని పట్టుకొని పోలీసులు సమాచారం అందించి పీఎస్ లో ఫిర్యాదు చేసింది దీంతో కేసు నమోదు చేసిన పోలీసులు భాస్కర్ రెడ్డి, శ్రీనివాస్ ను గురువారం అరెస్ట్ చేశారు. మరో ఇద్దరు ఆంజనేయులు, జిల్లపల్లి సంజీవ పరీలో ఉన్నారని పోలీసులు తెలిపారు.

# పంచలోహాల అమ్మవారి విగ్రహాన్ని బహుకరించిన డాక్టర్లు

**వరంగల్ మహా;** వరంగల్ తూర్పు నియోజకవర్గం లోని శ్రీ ధన మైసమ్మ దేవాలయ వార్షికోత్సవాల సందర్భంగా డాక్టర్ తోట ప్రద్యుమ్న, డాక్టర్ తోట పృథీన్ లు శ్రీ ధన మైసమ్మ అమ్మవారి వార్షికోత్సవాలకు గాను పంచలోహాలతో అమ్మవారి ఉత్సవ విగ్రహాన్ని చేయించి గురువారం ఆలయ కమిటీకి అందజేసి వారి భక్తులు చాటుకున్నారు. ఈ సందర్భంగా శ్రీ ధన మైసమ్మ ఆలయ అధ్యక్షుడు తోట బాబన్న విగ్రహ దాతలకు కృతజ్ఞతలు తెలిపారు.





# పార్టీ బలోపేతానికి కలిసి పని చేయండి

## కష్టపడిన వారికి గుర్తింపు దక్కుతుంది

## బోథ్ సమావేశంలో టీపీసీసీ పరిశీలకుల వెల్లడి


**ఆదిలాబాద్ మహా :** పార్టీని నమ్ముకుని పని చేసే కార్యకర్తలకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని ఆదిలాబాద్ జిల్లా పరిశీలకులు టీపీసీసీ ఉపాధ్యక్షులు ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందన్ , టీపీసీసీ ప్రధాన కార్యదర్శి చిట్ల సత్యనారాయణ అన్నారు. ఆదిలాబాద్ జిల్లా బోథ్ నియోజకవర్గం లో ఇంచార్జి ఆడే గజేందర్ ఆధ్వర్యంలో నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ కార్యవర్గ సమావేశంలో వారు ఆదిలాబాద్ అసెంబ్లీ ఇంచార్జి కంది శ్రీనివాసరెడ్డితో కలిసి పాల్గొన్నారు. సంస్థాగతంగా పార్టీ ని బలోపేతం చేయడం గురించి శ్రేణులకు దిశానిర్దేశం చేసారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో గెలుపే లక్ష్యంగా పని చేయాలని కార్యకర్తలకు సూచించారు. ఎప్పటికప్పుడు ప్రతిపక్ష పార్టీల విమర్శలను తిప్పికొడుతూ ప్రభుత్వం చేపట్టిన పథకాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని సూచించారు. పార్టీ కోసం కష్టపడే ప్రతీ కార్యకర్త కు న్యాయం జరిగేలా చూస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో డీసీసీబీ చైర్మన్ అడ్డి భోజారెడ్డి ఏఐసీసీ మెంబర్ నరేష్ జాదవ్,బోథ్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బొడ్డు గంగారెడ్డి, సీనియర్ నాయకులు గొర్ల రాజు యాదవ్, మల్లెపూల నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.



# బిర్యానీలో బల్లి... పైగా దబాయింపు...

- ఆశ్చర్యానికి లోనైనా వినియోగదారుడు
- వంద నెంబర్ కు డయల్ హోటల్ పై కేసు
- రెస్టారెంట్ సీజ్ చేయాలంటూ డిమాండ్
- ఫుడ్ సేఫ్టీ అధికారుల నిర్లక్ష్యమే నిదర్శనం





**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి మహా:** ఆకలితో బిర్యాని తినడానికి వెళ్లిన వ్యక్తికి బిర్యానీలో బల్లి దర్శనంతో ఒక్కసారిగా అవ్వకయ్యాడు. ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీలోని మెహఫిల్ రెస్టారెంట్లో మధ్యాహ్న సమయంలో భోజనం చేయడానికి వెళ్ళిన, శేరిగూడ గ్రామానికి చెందిన గుజ్జ కృష్ణారెడ్డికి చేదు అనుభవం ఎదురైంది. బిర్యానీ ఆర్డర్ చేయగా టేబుల్ పైకి వచ్చిన బిర్యాని తింటుండగా ఒకసారిగా బిర్యానీలో బల్లి దర్శనం వేయడంతో కన్నుతిన్న సదరు వ్యక్తి వాంతులు చేసుకొని అస్తవ్యస్తకు గురయ్యాడు. బిర్యానీలో బల్లి వచ్చిందంటూ రెస్టారెంట్ యజమానిని నిలదీయగా, హోటల్ యజమాని సమాధానం ఇస్తూ, అయితే ఏమైంది ఆ బల్లి బాగా ఉడికింది కదా తినండి అంటూ విడ్డూరంగా సమాధానం ఇచ్చారు. దీంతో ఆగ్రహానికి లోనైన బాధితుడు 100 నెంబర్ కు ఫోన్ చేయగా పోలీసులు రెస్టారెంట్ మేనేజర్ ను అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు. ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ లో, మున్సిపల్ కార్యాలయంలో మెహఫిల్ రెస్టారెంట్ పై ఫిర్యాదు చేశాడు. మున్సిపల్ అధికారులు రెస్టారెంట్ పై తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని, అలాగే ఫుడ్ సేఫ్టీ అధికారులకు ఫిర్యాదు చేయడం జరుగుతుందని తెలిపారు.

**తూతూ మంత్రంగా తనిఖీలు...**

ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ ప్రాంతంలో గతంలోనూ ఇలాంటి సంఘటనలు ఎన్నో జరిగిన, ఫుడ్ సేఫ్టీ అధికారులు మాత్రం నామమాత్రంగా చర్యలు తీసుకొని, తూతూ మంత్రంగా తనిఖీలు చేసి హోటల్ యజమానులకు సహకరిస్తున్నారని పలువురు ఆరోపిస్తున్నారు.

**ఫుడ్ సేఫ్టీ అధికారుల నిర్లక్ష్యం, నిదర్శనం..**

ఆహార భద్రత అధికారుల నిర్లక్ష్యం పొట్ట వచ్చినట్టు కనిపిస్తుందని జిల్లాలో తరచూ ఏదో ఒకచోట ఇలాంటి సంఘటనలు జరుగుతూనే ఉన్నాయి. కానీ అధికారులు మాత్రం అటువైపు కనీసం తొంగి చూసే పరిస్థితి లేదని, దీంతో హోటల్ రెస్టారెంట్ యజమానులు ఇష్టారీతిలో అపరిశుభ్ర ఆహారాలు తయారుచేసి డబ్బులు దండుకుంటున్నారు. డబ్బులు వెచ్చించి ప్రాణాల మీదికి తెచ్చుకుంటున్న పరిస్థితి జిల్లాలో ఏర్పడింది. ఇప్పటికైనా అధికారులు మొద్దునిద్ర వీడి కలుషిత ఆహారాలను తయారు చేస్తున్న రెస్టారెంట్, హోటళ్లపై తనిఖీలు చేసి ప్రజల ఆరోగ్యాలు కాపాడాలని, వినియోగదారులు డిమాండ్ చేశారు.

# రాష్ట్ర అభివృద్దే ధ్యేయంగా రేవంత్ రెడ్డి పాలన

## ప్రజా పాలనతో రాష్ట్రం అభివృద్ధి చెందుతుంది

### ఉమ్మడి మహబూబ్ నాగర్ కు పెద్దపీట

### నాగర్ కర్నూల్ ఎంపీ డా " మల్లు రవి

### కల్వకుర్తి నియోజకవర్గంలో నీటి కొరత లేకుండా చేస్తాం

### ఇప్పటికే వందల కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టాం

### ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి



**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి మహా:** మైసిగండి గ్రామంలో నీటి దహర్తి తీర్చడానికి ఎమ్మెల్యే ఎస్డిఎఫ్ నిధులనుండి పైప్ లైన్ పనులు ప్రారంభం. రంగారెడ్డి జిల్లా, ఆమనగల్ మండలం, మైసిగండి గ్రామంలో నీటి దహర్తి తీర్చడానికి ఎమ్మెల్యే ఎస్డిఎఫ్ నిధులనుండి పైప్ లైన్ పనులు నాగర్ కర్నూల్ ఎంపీ డా" మల్లు రవి, కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి గారు మరియు టీపీసీసీ అధికార ప్రతినిధి బాలాజీ సింగ్, టీపీసీసీ సభ్యులు ఆయిళ్ళ శ్రీనివాస్ గౌడ్ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీ డా " మల్లు రవి, ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి మాట్లాడుతూ... రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రోజులో పద్దెనిమిది గంటలు పని చేస్తూ ప్రజలకు ఇచ్చిన హామీలు ఒక్కొక్కటిగా నెరవేస్తున్నారని అన్నారు. రాష్ట్రంపై పెను అప్పు భారం అయినా మహిళలకు ఆర్టీసీ ఫ్రీ బస్సు సౌకర్యం, 500 కే సిలిండర్, ఆరోగ్యశ్రీ 10 లక్షల పెంచి పేద ప్రజలను ఆదుకుంటున్నారు. అలాగే రైతు భరోసా ఇచ్చి, రైతు రుణమాఫీ దేశంలో ఏ రాష్ట్రంలో చేయని విధంగా 22 వేల కోట్ల రూపాయలు రైతులకు రుణమాఫీ చేసిన ఘనత రేవంత్ రెడ్డిదే అన్నారు. రైతులకు సన్న వడ్లపై 500 బోనస్ ఇచ్చి ఆదుకున్నారు. రాష్ట్రంలో 70 ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ మంజూరు చేసి, ఒక్కొక్క స్కూల్లో 2500 మంది విద్యార్థులు చదువుకునే విధంగా కార్యాచరణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిందన్నారు. రాష్ట్రంలో 56 వేల ఉద్యోగాలు ఇచ్చిన ఘనత రేవంత్ రెడ్డికి దక్కిందని అన్నారు. యువతకు రాజీవ్ యువ వికాసంతో 6000 కోట్లతో ఆదుకుంటుందని, లబ్ధిదారులకు దీనికి సిబిల్ స్కోర్ అవసరం లేదన్నారు. ఈనెల 18 న మున్ననూర్ లో ఇందిరగిరి సౌర జల వికాసం 12,600 కోట్లతో గిరి జల సౌర విద్యుత్ కై గిరిజనులను ఆదుకోవడానికి నల్లమలలో ప్రారంభిస్తున్నారు. గిరిజనులకు పోడు భూముల్లో బోర్లు వేయించి, సోలార్ పంపు సెట్లు ప్రభుత్వం పంపిణి చేస్తుందన్నారు. తన పుట్టిన గడ్డకై ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లాలను త్రాగునీటితో పాటు సాగునీటి ప్రాజెక్టులు పూర్తి చేసి, వలస జిల్లాను అభివృద్ధి జిల్లాగా మార్చడానికి ప్రణాళికతో ముందుకెళ్తున్నరన్నారు. అలాగే కల్వకుర్తి నియోజకవర్గంలో ఇప్పటికే ఎన్నడు లేని విధంగా పెద్ద ఎత్తున నిధులు తెచ్చి అభివృద్ధి చేశామన్నారు. రాబోవు రోజుల్లో నీటి కొరత లేకుండా నీటి సమస్యలు రాకుండా చూస్తామన్నారు. ఈ సంవత్సరం వేసవికాలం కంటే ముందే జనవరి ఫిబ్రవరిలో అధికారులతో సమీక్ష నిర్వహించే ప్రణాళికలు రూపొందించి నీటి ఎద్దడి లేకుండా చేశామన్నారు. రాబోవు రోజుల్లో కల్వకుర్తి నియోజకవర్గాన్ని ఎక్కడ లేని విధంగా అభివృద్ధి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గూడూరు భాస్కర్ రెడ్డి, కడ్తాల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సబావత్ బిచ్య నాయక్, అమనగల్ మండల పార్టీ అధ్యక్షులు జగన్, మాజీ సర్పంచ్ శేఖర్ గౌడ్, పంచాయతీ కార్యదర్శి జంగయ్య,మార్కెట్ కమిటీ డైరెక్టర్ నరేష్ నాయక్, పిఏసిఎస్ డైరెక్టర్ చేగురి వెంకటేష్, జాటోవత్ జవహర్లాల్ నాయక్ హీరాసింగ్ నాయక్, స్టాలిన్ కిషన్ నాయక్, చందోజీ అమర్సింగ్ నాయక్, తులసి రామ్ నాయక్, స్టాలిన్ కిషన్ నాయక్, అనిల్ నాయక్, ఫరీద్, భీమా నాయక్, దేనా నాయక్, శివ నాయక్, నెహ్రూ నాయక్, సుమన్, రమేష్, కిషన్, శేఖర్, సాయి, గ్యాంగ్, భోని పాల్గొన్నారు.

# రాష్ట్రంలో తహసీల్దార్ల బదిలీల తంతు

## 55 మంది తాసిల్దార్లు బదిలీలు

## ఇంకా మరి కొంతమంది బదిలీ అయ్యే అవకాశం

**ఖమ్మం మహా:** తెలంగాణ ప్రభుత్వం ఇటీవల రాష్ట్రవ్యాప్తంగా తహసీల్దార్ల బదిలీలను అమలు చేస్తూ ఉత్తర్వులు జారీచేసింది. ఈ ఉత్తర్వుల ప్రకారం పలు జిల్లాల్లో పని చేస్తున్న సీనియర్ తహసీల్దార్లు, ఇటీవల ప్రమోషన్ పొందిన అధికారులు, తాత్కాలిక బాధ్యతలతో కొనసాగుతున్నవారు ఇతర ప్రాంతాలకు బదిలీ అయ్యారు. ఖమ్మం, మహబూబాబాద్, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, వనపర్తి, నాగర్కర్నూల్, నల్గొండ, సూర్యాపేట, జనగాం తదితర జిల్లాల్లో ఈ బదిలీలు అధిక సంఖ్యలో జరిగాయి. కొత్త నియామకాల్లో అధికారులకు కార్యనిర్వాహణ పరంగా ఎక్కువ బాధ్యతలు అప్పగించబడినట్లు తెలుస్తోంది. మునుపటి నియోజకవర్గాల్లో జరుగుతున్న పరిణామాల నేపథ్యాన్ని కూడా పరిశీలించినట్లు స్పష్టమవుతోంది. కొన్ని బదిలీలు పరస్పర మార్పులుగా ఉండగా, మరికొన్ని పూర్తిగా కొత్త నియమాకాలుగా ఉన్నవి. ఈ మార్పులు ప్రభుత్వ యంత్రాంగంలో సమతుల్యత సాధించడమే కాక, అధికారులతో ప్రజల మధ్య సానుకూల పరస్పర సంబంధాలు నెలకొల్పడంలోనూ సహాయపడతాయని భావిస్తున్నారు. ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం గురువారం రాత్రి విడుదలైంది. ఈ బదిలీలు ఎన్నికల సమయంలో తాత్కాలికంగా ఇతర జిల్లాలకు పంపిన అధికారులను తిరిగి వారి ఒరిజినల్ జిల్లాలకు పంపించే ప్రక్రియలో భాగంగా జరిగాయి.

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో విధులు నిర్వహిస్తున్న ఎం. రామదేవి ఖమ్మం జిల్లాకు బదిలీ చేయబడ్డారు. అలాగే, చి. నరేశ్, జి. వివేక్, మరియు మేకల ఎమ్మాన్యుయేల్ మహబూబాబాద్ జిల్లాకు బదిలీ అయ్యారు. జగిత్యాల జిల్లా నుంచి గ. ప్రసాద్ మరియు ఎల్. వీర్ సింగ్ నిజామాబాద్ జిల్లాకు వెళ్లారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లాకు చెందిన ఆర్. ప్రహ్లాద్ కుమురం భీం ఆసిఫాబాద్‌కు బదిలీ అయ్యారు. అదే విధంగా, కరీంనగర్‌కు చెందిన చి. రాజు హనుమకొండకు, ఖమ్మంకు చెందిన వై. రామరావు జయశంకర్ భూపాలపల్లి జిల్లాకు బదిలీ అయ్యారు. ఇంకొంతమంది అధికారులు పటాన్, ములుగు, నిర్మల్, నిజామాబాద్, సిద్ధిపేట, వనపర్తి వంటి వివిధ జిల్లాల మధ్య బదిలీ అయ్యారు., ఇమ్రాన్ ఖాన్ పటాన్ నుంచి ఆదిలాబాద్‌కు, బ్రహ్మ మోహన్ రావు నిర్మల్ నుంచి కామారెడ్డి జిల్లాకు వెళ్లారు. మరొకరు బి. మాలతీ నిజామాబాద్ నుండి మెదక్‌కు, జి. రవీందర్ రెడ్డి సిద్ధిపేట నుండి హనుమకొండకు బదిలీ అయ్యారు. ఇటు జగిత్యాల నుంచి నర్మల్‌కు బత్తుల విష్ణాంబర్, ఎమ్.కె. ముంజాజ్బుద్దిన్ వంటి వారు వెళ్లగా, జయశంకర్ భూపాలపల్లి నుంచి భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు వీరభద్రం బదిలీ అయ్యారు. నిర్మల్, కామారెడ్డి, జగ్గిత్యాల, ఖమ్మం, మహబూబాబాద్, ములుగు, మంచిర్యాల, పెద్దపల్లి, సిద్దిపేట, వరంగల్, కరీంనగర్ జిల్లాల మధ్య జరిగిన బదిలీలు కూడా ఉన్నాయి. ఈ బదిలీలను ప్రభుత్వం పరిపాలనా సమతుల్యత కోసం చేపట్టింది. జిల్లా స్థాయిలో ఉన్న ఖాళీలను పూరించడంతో పాటు, అధికారులు స్వస్థలాలకు తిరిగి వెళ్లే వీలును కల్పించింది.

# 20న జరిగే దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయండి



**రాజేంద్రనగర్, మహా :** మధ్యాహ్న భోజన కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు స్వప్న, జిల్లా అధ్యక్షురాలు అలివేలు, జిల్లా నాయకులు ఏలేష్ తో కలిసి గురువారం మధ్యాహ్న భోజన కార్మికులు 20 న జరిగే దేశ వ్యాపిత సమ్మె వాల్ పోస్టర్ను గురువారం విడుదల చేశారు. జిల్లా అధ్యక్షురాలు అలివేలు మాట్లాడుతూ మే 20వ తేదీన జరిగే దేశవ్యాప్త సమ్మె ను విజయవంతం చేయాలన్నారు. బిజెపి ప్రభుత్వం కార్మికు వ్యతిరేక చట్టాలను తెచ్చి కార్మికుల తీరని అన్యాయం చేశారు. ఇలాంటి చట్టాలకు వ్యతిరేకంగా కార్మికులు దేశవ్యాప్తంగా సమ్మెకు పిలుపునిచ్చారు. ప్రభుత్వ రంగంలో పనిచేస్తున్న మధ్యాహ్న భోజన కార్మికులకు కనీస వేతనం 26000 ఇవ్వాలి. ప్రభుత్వం లో పనిచేస్తున్న మధ్యాహ్న భోజన కార్మికులను ప్రైవేటు సంస్థలకు అప్పగించరాదని డిమాండ్ చేశారు. కార్మికులకు పెండింగ్ బిల్లులు సరైన సమయంలో అందించాలి. మధ్యాహ్న భోజన కార్మికులకు ప్రభుత్వమే నిత్యవసర వంట సరుకులను ప్రభుత్వమే సమకూర్చాలని డిమాండ్ చేశారు. మధ్యాహ్న భోజన కార్మికులకు ఈ ఎస్ ఐ పి ఎఫ్ ప్రమాద బీమా సౌకర్యాలను కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో మధ్యాహ్నం భోజన కార్మికుల సంఘం మండల అధ్యక్షులు గణేష్, సంఘం నాయకులు సుధాకర్, వసంత ,నీలమ్మ ,వెంకటమ్మ, మీరాబాయి తదితరులు పాల్గొన్నారు.

# షాద్ నగర్ వరి కొనుగోలు కేంద్రంను సందర్శించిన జిల్లా కో ఆపరేటివ్ అధికారులు



**షాద్ నగర్, మహా:** షాద్ నగర్ మార్కెట్ యార్డ్ పరిధిలోని వరి కొనుగోలు కేంద్రంను గురువారం జిల్లా వ్యవసాయ కో ఆపరేటివ్ అధికారులు పరిశీలించారు. వరి ధాన్యాన్ని పరిశీలించి, తేమ శాతం ఎక్కువగా ఉండడం తో ఆరబెట్టాలని రైతులకు సూచించారు. అదేవిదంగా రైతులు కొనుగోలు కేంద్రానికి తెచ్చిన ధాన్యం తడిసి పోకుండా టార్పాలిన్ కవర్ తో కప్పి ఉంచాలని సూచించారు. నిన్న సాయంత్రం కురిసిన అకాల వర్షానికి మార్కెట్ యార్డ్ లో తడిసిన వరి, మొక్క జొన్న ధాన్యం ప్రైవేట్ ట్రేడర్స్ కు రైతులు అమ్మడానికి తెచ్చిన ధాన్యం అని మార్కెట్ అధికారులు తెలిపారు. ఈ మార్కెట్ యార్డ్ ను సందర్శించిన వారిలో DCO సుధాకర్, DSO వనజాతరెడ్డి, వ్యవసాయ విస్తరణ అధికారి తేజ్ కుమార్, AMC సెక్రటరీ శ్రీనివాస్, కొందుర్గ్ పాక్స్ CEO MD షరీఫ్ పాల్గొన్నారు.

# సిఎస్కెలో మాస్టర్ ప్లాన్



**షాద్ నగర్, మహా:** గత ప్రభుత్వం షాద్ నగర్ పట్టణంలోని సీఎస్కే గ్రీన్ విల్లాస్ ప్రాంతంలో పనుల ఎగవేతకు పాల్పడిందని ప్రణాళికాబద్ధంగా అభివృద్ధి చర్యలు చేపట్టకుండా ఇష్ట రాజ్యాంగ వ్యవహరించిందని దాని ఫలితంగా స్థానికులు అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారని షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ స్పష్టం చేశారు. గురువారం సీఎస్కే గ్రీన్ విల్లాస్ లో స్థానికులతో కలిసి దాదాపు 40 లక్షల రూపాయల విలువైన అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా కాలనీలో రెండు చోట్ల శంకుస్థాపన కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించారు. అదేవిధంగా కాలనీలో దిక్సూచి బోర్డులకు సంబంధించి పనులను కూడా ఎమ్మెల్యే చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శంకర్ మాట్లాడుతూ.... పట్టణంలోని అతిపెద్ద వార్డ్ పదవ వార్డ్ ని గుర్తు చేశారు. ఇందులో సీఎస్కే అతి పెద్ద కాలనీ అని ఇందులో ఎంతో మంది ప్రముఖులు నివసిస్తున్నారని గుర్తు చేశారు. స్థానికులు అబ్దుల్ రబ్బాని చెప్పిన విధంగా ఈ కాలనీపై గత పాలకులు అధికారులు నిర్లక్ష్యం చేశారన్న విషయం తన దృష్టికి తెచ్చారని ఈ సందర్భంగా పేర్కొన్నారు. ప్రణాళిక బద్ధంగా పనులు చేపట్టలేదని ఒక మాస్టర్ ప్లాన్ అంటూ ఏమీ లేదని దీనివల్ల ఇక్కడ నివసిస్తున్న వారు అనేక ఇబ్బందులు పడుతున్న విషయం తన దృష్టికి మాజీ కౌన్సిలర్ శ్రావణి తీసుకువచ్చారని పలు సందర్భాల్లో అభివృద్ధిపై తనతో వాదించడం జరిగిందని వాస్తవాలు తెలుసుకొని ఇక్కడ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. మొదటి ఫేస్ లో దాదాపు రెండున్నర కోట్లకు పైగా పనులు ప్రగతిలో ఉన్నాయని రెండో ఫేస్ లో కూడా మరికొంత నిధులు సమకూర్చుతామని భరోసా ఇచ్చారు. కాలనీలో ఒక పద్ధతి లేకుండా డివైడర్లు ఏర్పాటు చేశారని వాటితో అనేక ఇబ్బందులు స్థానికులు ఎదుర్కొంటున్నారని వారి అభ్యర్థన మేరకు త్వరలోనే వాటిని తొలగిస్తామని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. టిడిఎస్ నిధులు రెండు మున్సిపాలిటీలకు దాదాపు 25 కోట్ల వరకు సమకూర్చామని ఇంకా మరిన్ని నిధులు వస్తాయని నియోజకవర్గంలోని కొత్తూరు, షాద్ నగర్ మున్సిపాలిటీల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టిని సారించినట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు. కాలనీలో రాజకీయాలకు అతీతంగా కలిసికట్టుగా అభివృద్ధి పనులకు సహకరించాలని ఎమ్మెల్యే విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా అమృత్ టు లో మిషన్ భగీరథ పనులు కూడా చేపట్టబోతున్నట్టు ఎమ్మెల్యే ప్రకటించారు. కాలనీ అభివృద్ధికి పాటు పడుతున్న మాజీ కౌన్సిలర్ శ్రావణి, జమ్రుద్ ఖాన్ తదితరులను ఎమ్మెల్యే ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మొహమ్మద్ అలీ ఖాన్ బాబర్, మున్సిపల్ కమిషనర్ సునీత, 10వ వార్డు మాజీ కౌన్సిలర్ శ్రావణి, మాజీ మున్సిపల్ చైర్మన్ అగ్గనూర్ విశ్వం, పట్టణ అధ్యక్షుడు కొంకళ్ల చెన్నయ్య, నేతలు జమద్ ఖాన్,అగ్గనూర్ బస్వం, చెంది తిరుపతి రెడ్డి రఘు నాయక్, ఇబ్రహీం, శ్రీకాంత్ రెడ్డి, నాగమణి, రమాదేవి, కాలనీ అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి, అబ్దుల్ రబ్బాని, ప్రధాన కార్యదర్శి సోమ శేఖర్, సాదత్, జామి శ్రీనివాస్ రెడ్డి శివరాం రెడ్డి, శివానంద్, డాక్టర్ చందూలాల్ రాథోడ్, బాలు, ఉస్మాన్, రంజిత్, బబ్బన్ సింగ్, ఉపేందర్ రాయ్, ఎంకే సింగ్, సుధాకర్ రెడ్డి, రజాక్, రవితేజ, మాధవులు, లింగారెడ్డిగూడెం అశోక్, చంద్ర శేఖర్, గంగమోని సత్తయ్య, మహమ్మద్ తదితరులు పాల్గొన్నారు..

# పీవీ నరసింహారావు ఎక్స్‌ప్రెస్ వేపై రెండు ఫార్చునర్ కార్లు ఢీ



**రాజేంద్రనగర్ , మహా:** రాజేంద్రనగర్ డివిజన్ పరిధిలో గురువారం ఉదయం కురిసిన వర్షానికి పీవీ నరసింహారావు ఎక్స్ప్రెస్ వే పైన పిల్లర్ నెంబర్ 294 వద్ద రోడ్డు ప్రమాదం జరిగింది. మెహదీపట్నం నుంచి శంషాబాద్ వైపు వెళ్లే దారిలో అతివేగంగా వచ్చిన ఫార్చునర్ కారు డివైడర్ ని ఢీకొనడంతో ఘటన చోటుచేసుకుంది. ఢీకొన్న ఫార్చునర్ కారును మరో ఫార్చునర్ కారు ఢీ కొట్టడంతో ఇద్దరు వ్యక్తులకు స్వల్ప గాయాలు ఆసుపత్రికి తరలించారు. వాహనదారులు పోలీసులకు సమాచారం అందించడంతో సంఘటన స్థలానికి చేరుకున్నా ట్రాఫిక్ పోలీసులు ట్రాఫిక్ ని క్లియర్ చేశారు. ఇరువురి పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# నకిలీ వీసాలు తయారుచేసే ముఠా గుట్టు రట్టు

## ఐదుగురు ముఠా సభ్యులో ఇద్దరి అరెస్టు.. ముగ్గురు పరార్




**రాజేంద్రనగర్, మహా:** నకిలీ వీసాలు తయారు చేస్తున్న ముఠాను అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించిన ఘటన శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయం అవుట్ పోస్ట్ పోలీస్ స్టేషన్ పరిధిలో గురువారం జరిగింది. ఘటనకు సంబంధించిన వివరాలను ఏసిపి శ్రీకాంత్ గౌడ్ మీడియాకు వెల్లడించారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం 8 మంది మహిళలు కువైట్ వెళ్లడానికి శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయానికి వచ్చారు.. అనుమానం వచ్చిన ఎయిర్పోర్ట్ అధికారులు వారి దగ్గర ఉన్న వీసాలను తనిఖీలు చేయగా. అవి నకిలీ అని తేలడంతో విచారణ చేపట్టారు. విచారణలో చిలుకూరు బాలాజీ శివ కుమార్ అనే పాస్పోర్టు ఏజెంట్లు నకిలీ వీసాలు తయారుచేసినట్టు తేలింది. దీంతో రంగంలోకి దిగిన ఔట్ పోస్ట్ పోలీసులు, ఎస్వోటీ పోలీసులు సంయుక్తంగా నిందితులను పట్టుకున్నారు.

# పోచమ్మ, మైసమ్మ మరియు భూలక్ష్మి అమ్మవార్ల ఆలయాల పునర్నిర్మాణ పనులు పరిశీలించిన ఆలయ చైర్మన్ బాబా యాదవ్



**ఎల్బీనగర్,మహా:** హయత్ నగర్ భాగ్యలత ఆరుణోదయ కాలనీ రోడ్ నెంబర్ 6 లో ఉన్న పోచమ్మ, మైసమ్మ మరియు భూలక్ష్మి అమ్మవారి దేవాలయాల పునర్నిర్మాణ పనులను దేవాలయ కమిటీ చైర్మన్ బాబా యాదవ్ కమిటీ సభ్యులతో కలిసి పరిశీలించడం జరిగింది,గత ముప్పై సంవత్సరాల క్రితం తమ పెద్దలు ఈ మూడు దేవాలయాలు తమ భూమిలో నిర్మాణం చేపట్టగా ఇప్పుడు అవి శిధిలావస్థకు చేరడం జరిగిందని దీనితో పండగలు, బోనాలు సమయం లో భక్తులు ఎక్కువగా వస్తుండటం వలన సదుపాయాలకు ఇరుకుగా ఉండటం తో ఈ మూడు దేవాలయాలు పెద్దగా నిర్మాణం చేపట్టడం జరుగుతుందన్నారు ఆలయ చైర్మన్,ఈ నిర్మాణాలు త్వరలో పూర్తి చేసి భక్తులకు అందుబాటులోకి తేనున్నట్లు తెలిపారు, దీనికి చుట్టుపక్కన ఉన్న కాలనీ ప్రాంతాల ప్రజలు భక్తులు సహకరించాలని పోచమ్మ దేవాలయం చైర్మన్ బాబా యాదవ్ మరియు కమిటీ సభ్యులు కోరటం జరిగింది...

# టర్కీకి భారత్ ఫస్ట్ స్ట్రోక్.. ఇక సర్దేసుకోవడమే!



న్యూఢిల్లీ: పాకిస్తాన్ పై ఉగ్రవాదంపై పోరులో ఆపరేషన్ సిందూర్ ను భారత్ చేపట్టగా, దానికి వ్యతిరేకంగా పని చేసింది టర్కీ(తుర్కియే). ఇక్కడ ప్రత్యక్షంగా పాకిస్తాన్ కు సాయం చేసి భారత్ ను దెబ్బ కొట్టాలని యత్నించింది. పాకిస్తాన్ ప్రయోగించిన డ్రోన్లలో సింహ భాగం టర్కీకి చెందినవే కావడమే కాకుండా, ఆ డ్రోన్లకు ఆపరేటర్లను కూడా సప్లై చేసింది టర్కీ. ఇది భారత్ కు మరింత కోపం తెప్పించింది. టర్కీ నుంచి ఏమైనా డ్రోన్లను కొనుగోలు చేశారా అని తొలుత భావించినా, ఆ డ్రోన్ల ఆపరేటర్లు కూడా ఆ దేశానికే చెందిన వారే కావడంతో వారి పన్నాగం బయటపడింది. దాంతో టర్కీపై విమర్శలు వెల్లువెత్తాయి. వరదల సమయంలో ఏ దేశం కూడా సాయం చేయడానికి ముందుకు రాకపోతే భారత్ వారికి ఆపన్న హస్తం అందించింది. దానిని మరిచిపోయి మన వేలితో మనల్నే పొడాలని చూసింది టర్కీ. ఇప్పుడు టర్కీకి బుద్ధి చెప్పే సమయం వచ్చేసింది.

**ఇప్పటివరకూ ఉన్న పరిస్థితి ఇది..!**

భారత్‌లోని పలు అంతర్జాతీయ విమానాశ్రయాల్లో అత్యంత కట్టుదిట్టమైన భద్రతా అంశాల్లో కూడా తుర్కియే పరోక్షపాత్ర ఉంది. .వాటిలో కార్గో హ్యాండ్లింగ్ వంటి కీలక కాంట్రాక్టులను తుర్కియేకు చెందిన సెలెబీ ఏవియేషన్ కంపెనీ చెందిన అనుబంధ సంస్థ సంపాదించింది. భారత్‌లో 2008 నుంచి ఈ సంస్థ సేవలందిస్తోంది. ఏటా 58,000 విమానాలు, 5.4 లక్షల టన్నుల సరకు రవాణా బాధ్యతలను చూసుకుంటోంది. అందులో 7,800 మంది సిబ్బంది ఉన్నారు. హైదరాబాద్, బెంగళూరు, ముంబై, చెన్నై, ఢిల్లీ, అహ్మదాబాద్, గోవా, కొచ్చిన్, కన్నూర్ వంటి కీలక విమానాశ్రయాల్లో హై సెక్యూరిటీ బాధ్యతలు సెలెబీవే! గ్రౌండ్ హ్యాండ్లింగ్, కార్గో మేనేజ్‌మెంట్, ఎయిర్‌సైడ్ ఆపరేషన్స్ విధులను ఈ సంస్థే చూస్తోంది. విమానాలను నిలిపి ఉంచే హై సెక్యూరిటీ జోన్, ఎయిర్‌సైడ్ జోన్లన్నా సంస్థ సిబ్బందే విధుల్లో ఉంటున్నారు. ప్రయాణికుల బ్యాగులు, కార్గో పనులను చూసుకునేదీ వాళ్లే. అంతర్జాతీయ సర్వీసుల్లో కూడా ఈ బాధ్యతలను వీళ్లకే అప్పగించారు. తాజా పరిణామాల నేపథ్యంలో దీనిపై ఆందోళనలు చోటు చేసుకున్నాయి. దాంతో భారత ప్రభుత్వం.. చర్యలు చేపట్టి ఆ సంస్థకు చెందిన అనుమతులను రద్దు చేసింది. ఇది తుర్కియేగా పిలువబడుతున్న టర్కీకి భారత్ ఇచ్చిన తొలి స్ట్రోక్.

## సెక్యూరిటీ క్లియరెన్స్ అనుమతులు రద్దు..!

భారతదేశంలోని తొమ్మిది ప్రధాన విమానాశ్రయాలలో సింహభాగాన్ని నిర్వహిస్తున్న టర్కిష్ సంస్థ తన భద్రతా అనుమతిని కోల్పోయింది. ఈ రోజు(గురువారం) సాయంత్రం భారత పౌర విమానయాన మంత్రిత్వ శాఖ టర్కీకి చెందిన సంస్థకు అనుమతులు రద్దు చేస్తున్నట్లు స్పష్టం చేసింది. జాతీయ భద్రత దృష్ట్యాసెలెబి గ్రౌండ్ హ్యాండ్లింగ్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ భద్రతా అనుమతిని తక్షణమే రద్దు చేస్తున్నట్లు ప్రకటించింది.

# ఇంటర్నెట్ లేకుండా.. పీఎఫ్ బ్యాలెన్స్ చెక్ చేసుకోండిలా..

ఈపీఎఫ్ఓ బ్యాలెన్స్ చెక్ చేసుకోవాలనుంటే.. ఆన్‌లైన్ పోర్టల్ సందర్శించాల్సిందే. ఇలా చేయాలంటే ఇంటర్నెట్ కనెక్షన్ ఉండాలి. అయితే.. డేటా లేకుండా ఎంప్లాయీస్ ప్రావిడెంట్ ఫండ్ (EPF) బ్యాలెన్స్ చెక్ చేసుకోవడం కష్టమే అనుకుంటే పొరపాటు. ఎందుకంటే మిస్డ్‌కాల్ ద్వారా కూడా పీఎఫ్ బ్యాలెన్స్ చెక్ చేసుకోవచ్చు. దీని గురించి వివరంగా ఇక్కడ తెలుసుకుందాం.




### మిస్డ్ కాల్‌తో పీఎఫ్ బ్యాలెన్స్ చెకింగ్

మీ రిజిస్టర్డ్ మొబైల్ నెంబర్ నుంచి 9966044425 నెంబర్‌కు మిస్డ్ కాల్ ఇవ్వాలి. ఈ నెంబర్‌కు కాల్ చేయగానే ఆటోమేటిక్‌గా కాల్ డిస్‌కనెక్ట్ అవుతుంది. ఆ తరువాత మీ పీఎఫ్ బ్యాలెన్స్ ఎస్ఎమ్ఎస్ రూపంలో వస్తుంది. పీఎఫ్ బ్యాలెన్స్ మీకు ఎస్ఎమ్ఎస్ రూపంలో మీ రిజిస్టర్డ్ మొబైల్ నెంబర్‌కు రావాలంటే.. యూనివర్సల్ అకౌంట్ నెంబర్ యాక్టివేట్ అయి ఉండాలి. అంతే కాకుండా మీ నెంబర్ UANకు లింక్ అయి ఉండాలి. కేవైసీ వివరాలు అప్డేట్ చేయాలి. ఇవన్నీ పూర్తి చేసి ఉంటేనే మీరు పీఎఫ్ బ్యాలెన్స్‌ను మెసేజ్ రూపంలో తెలుసుకోగలరు. 7738299899 నెంబర్‌కు మెసేజ్ చేయడం ద్వారా కూడా పీఎఫ్ బ్యాలెన్స్ తీసుకోవచ్చు.



## సిద్ధమవుతున్న ఆల్ట్రోజ్ ఫేస్‌లిఫ్ట్: లాంచ్ ఎప్పుడంటే?

ప్రముఖ వాహన తయారీ సంస్థ టాటా మోటార్స్.. ఆల్ట్రోజ్ ఫేస్‌లిఫ్ట్‌ను లాంచ్ చేయడానికి సిద్ధమవుతోంది. 2020లో మార్కెట్లో విడుదలైన తరువాత.. ఈ హ్యాచ్‌బ్యాక్ (ఆల్ట్రోజ్) మొదటిసారి ఫేస్‌లిఫ్ట్ రూపంలో రానుంది. ఇది మల్టిపుల్ వేరియంట్లలో.. అప్డేటెడ్ డిజైన్, లేటెస్ట్ ఫీచర్లతో మార్కెట్లో అడుగుపెట్టనుంది. 2025 టాటా ఆల్ట్రోజ్ లేదా ఆల్ట్రోజ్ ఫేస్‌లిఫ్ట్.. స్మార్ట్, ప్యూర్, క్రియేటివ్, అకంప్లిష్డ్ ఎస్, అకంప్లిష్డ్ ప్లస్ ఎస్ అనే ఐదు వేరియంట్లలో అందుబాటులో ఉంటుంది. ఈ కొత్త కారు 1.2-లీటర్ పెట్రోల్, 1.2-లీటర్ CNG, 1.5-లీటర్ టర్బో డీజిల్ అనే ఇంజిన్ ఆప్షన్లను పొందుతుంది. టాటా ఆల్ట్రోజ్ ఫేస్‌లిఫ్ట్ ఫీచర్స్ అనేవి ఎంచుకునే వేరియంట్ మీద ఆధారపడి ఉంటాయి. ప్రొజెక్టర్ హాలోజన్ హెడ్‌లైట్లు, ఎల్ఈడీ టెయిల్ లైట్స్, ఫ్లష్ డోర్ హ్యాండిల్స్, 90 డిగ్రీస్ ఓపెనింగ్ డోర్స్, 3D ఫ్రంట్ గ్రిల్, మల్టిపుల్ ఎయిర్‌బ్యాగులు, ఎలక్ట్రానిక్ స్టెబిలిటీ ప్రోగ్రామ్ వంటి మరెన్నో ఫీచర్స్ ఈ కారులో ఉంటాయని తెలుస్తోంది. డిజైన్ కొంత స్టాండర్డ్ మోడల్ మాదిరిగా ఉన్నప్పటికీ.. కొన్ని అప్డేట్స్ గమనించవచ్చు. ఇది ఈ నెల 22న లాంచ్ అవుతుందని సమాచారం.

## జేపీ నడ్డా ఫోన్.. ట్వీట్ డిలీట్ చేసిన కంగనా!




న్యూఢిల్లీ: భారత్ లో యాపిల్ ఫోన్లు తయారీ అనవసరం అన్న రీతిలో ఆ సంస్థ సీఈవో టిమ్ కుక్ కు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ స్పష్టం చేసిన తరుణంలో బీజేపీ ఎంపీ కంగనా రనౌత్ ఎక్స్ లో ఓ పోస్ట్ చేశారు. డొనాల్డ్ ట్రంప్ పై వ్యవహారశైలిలో కాస్త ఘాటుగా రిప్లై ఇచ్చారు కంగనా. దీనిపై బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా.. కంగనా రనౌత్ కు ఫోన్ చేసి ఆ ట్వీట్ డిలీట్ చేయించారు. ప్రస్తుతం ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో ట్రంప్ పై పెట్టిన పోస్ట్ ను వెంటనే డిలీట్ చేయాలంటూ ఆదేశించారు. దాంతో ఆ ట్వీట్ ను కంగనా వెంటనే డిలీట్ చేశారు. దీనిపై కంగనా మరొక ట్వీట్ చేస్తూ.. 'మా పార్టీ జాతీయ అధ్యక్షుడైన జేపీ నడ్డా ఆదేశాల మేరకు ఆ ట్వీట్ డిలీట్ చేశాను. ఇది నా వ్యక్తిగత అభిప్రాయాన్ని మాత్రమే చెప్పాను. కానీ నడ్డా జీ.. వివాదాల జోలికి వెళ్లొద్దు అని విషయం చెప్పారు. ఆయన మాట మీద గౌరవంతో ఆ ట్వీట్ ను వెంటనే తొలగించాను. ఆ పోస్ట్ ను ఇన్‌స్టాగ్రామ్ లో కూడా పెట్టడంతో అక్కడ నుంచి తొలగించాను' అని చెప్పుకొచ్చారు కంగనా.



# దేశం-విదేశం NATIONAL-INTERNATIONAL





## వారానికి 90 గంటల పని!..

### ఆయనతో పనిచేయడం నా అదృష్టం

ఎలాన్ మస్క్ అనగానే.. టెస్లా అధినేత, ప్రపంచ కుబేరుడు అని అందరూ చెబుతారు. అయితే ప్రపంచ కుబేరుడు అయినప్పటికీ, వారానికి ఈయన ఎన్ని గంటలు పనిచేస్తారో తెలిస్తే.. తప్పకుండా అవాక్కవుతారు. ఎందుకో ఈ కథనంలో వివరంగా తెలుసుకుందాం. టెస్లాలోని ఏఐ సాఫ్ట్‌వేర్ వైస్ చైర్మన్ 'అశోక్ ఎల్లుస్వామి' ఒక పాడ్‌కాస్ట్‌లో ఎలాన్ మస్క్‌తో కలిసి పనిచేయడం గురించి మాట్లాడుతూ.. ఆయన కష్టపడి పనిచేసే మనస్తత్వం కలిగిన వ్యక్తి అని, రిస్క్ తీసుకోవడానికి ఏ మాత్రం భయపడని వ్యక్తి అని అభివర్ణించారు. అద్భుతమైన ఊహ, దూరదృష్టి కలిగిన మస్క్ వారానికి 80 గంటల నుంచి 90 గంటలు పనిచేస్తారని పేర్కొన్నారు. నేను ప్రతివారం మస్క్‌ను కలుస్తాను. అతను చాలా తెలివైనవాడు, భవిష్యత్తును చాలా ముందుగానే అంచనా వేయగలడు. అతని దగ్గర పనిచేయడం నా అదృష్టంగా భావిస్తున్నాను. అతను రిస్క్ తీసుకోవడానికి ఏ మాత్రం భయపడడు. కష్టపడి పనిచేసే తత్త్వం ఉన్న మస్క్.. చాలా సరదాగా ఉంటారని అశోక్ ఎల్లుస్వామి వెల్లడించారు. దీనికి సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. 2014లో టెస్లాలో సాఫ్ట్‌వేర్ ఇంజనీర్‌గా చేరిన ఎల్లుస్వామి.. దశాబ్దానికి పైగా కంపెనీలో ఉన్నారు. 2024లో AI సాఫ్ట్‌వేర్ వైస్ ప్రెసిడెంట్‌గా పదోన్నతి పొంది.. మస్క్‌తో కలిసి పనిచేస్తూ, కృత్రిమ మేధస్సులో టెస్లా వృద్ధికి దోహదపడుతున్నారు.

## మళ్లీ వచ్చేసింది

### కేసులు, మరణాలు, అధికారుల హెచ్చరికలు



ఆసియాలో కోవిడ్‌మహమ్మారి మళ్లీ విజృంభిస్తోంది. ఆసియా అంతటా కోవిడ్ న్యూ వేవ్ ఆందోళన రేపుతోంది. హాంకాంగ్, సింగపూర్‌లో కోవిడ్19 కేసులు పెరుగుతున్నాయి. కొన్నిచోట్ల మరణాలు కూడా నమోదవుతున్నాయి. వాతావరణం వేడిగా ఉన్నప్పటికీ వైరస్ వ్యాప్తి కనిపిస్తుండటం మరింత ఆందోళనకరంగా మారింది. ఆసియాలోని ఈ రెండు అతిపెద్ద నగరాల్లో వైరస్ కేసులు క్రమానుగతంగా పెరుగుతున్నందున, అధిక ప్రమాదం ఉన్న వ్యక్తులు బూస్టర్ షాట్లు తీసుకోవాలని, ప్రజలు తమ టీకాలు తీసుకోవాలని ఆరోగ్య అధికారులు పిలుపునిచ్చారు. జనసాంద్రత ఎక్కువగా ఉన్న హాంకాంగ్, సింగపూర్‌లలో కోవిడ్19 కేసులు పెరుగుతున్నాయని స్థానిక ఆరోగ్య అధికారులు హెచ్చరించారు. ముఖ్యంగా హాంకాంగ్‌లో వైరస్ వ్యాప్తి చాలా ఎక్కువగా ఉందని నగరంలోని సెంటర్ ఫర్ హెల్త్ ప్రొటెక్షన్ కమ్యూనికేషన్ డిసీజ్ బ్రాంచ్ అధిపతి ఆల్బర్ట్ ఆయు స్థానిక మీడియాతో అన్నారు. హాంకాంగ్‌లో కోవిడ్‌పాజిటివ్ కేసుల శాతం అత్యధిక స్థాయికి చేరిందన్నారు. మే 3 నుండి వారంలో మరణాలతో సహా తీవ్రమైన కేసులు నమోదయ్యాయని, ఈ ఏడాదిలో అత్యధిక స్థాయికి చేరుకుని 31కి చేరుకున్నాయని అక్కడి లెక్కల ద్వారా తెలుస్తోంది. 7 మిలియన్లకు పైగా జనాభా ఉన్న నగరంలో గత రెండేళ్లలో కనిపించిన కేసులతో పోలిస్తే తక్కువే అయినప్పటికీ, వైరల్ లోడ్, కోవిడ్ సంబంధిత అనారోగ్యం, ఆసుపత్రిలో చేరికలు బాగా పెరిగాయని తెలిపారు. అటు సింగపూర్‌లో మే 3 నుండి వారంలో గత ఏడు రోజులతో పోలిస్తే కేసుల సంఖ్య 28 శాతం పెరిగి 14,200 కు చేరగా, రోజువారీ ఆసుపత్రిలో చేరే వారి సంఖ్య దాదాపు 30 శాతం పెరిగింది. దీనికి సంబంధించి నగరరాష్ట్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ దాదాపు ఒక సంవత్సరం తర్వాత ఈ నెలలో కోవిడ్ డేటాను విడుదల చేసింది. జనాభాలో రోగనిరోధక శక్తి తగ్గడం వంటి కారణాల వల్ల కేసులు పెరగవచ్చు, అయితే, మహమ్మారి సమయంలో కంటే ప్రసరణ వేరియంట్లు వ్యాప్తి, తీవ్రమైన కేసులకు సంబంధించిన సూచనలు లేవని సింగపూర్ ఆరోగ్య మంత్రిత్వ శాఖ తెలిపింది. ఇది ఇలా ఉంటే..హాంకాంగ్ గాయకుడు ఈసన్ చాన్ కూడా కోవిడ్ బారిన పడ్డాడు. ఈ వారం చివర్లో తైవాన్‌లోని కావోసియుంగ్‌లో తన కచేరీలను రద్దు చేసుకోవాల్సి వచ్చిందని చైనీస్ సోషల్ మీడియా వీబోలోని కచేరీ అధికారిక ఖాతా గురువారం తెలిపింది. అటు చైనా కూడా కోవిడ్ కేసులను, వ్యాప్తిని నిశితంగా గమనిస్తోంది. చైనీస్ సెంటర్ ఫర్ డిసీజ్ కంట్రోల్ అండ్ ప్రివెన్షన్ డేటా ప్రకారం, ప్రస్తుతం గత సంవత్సరం వేసవిలో కోవిడ్ వేవ్ గరిష్ట స్థాయికి చేరుకునే దిశగా చైనా పయనిస్తోంది. మే 4 దాకా ఐదు వారాల్లో ప్రధాన ఆసుపత్రులలో కోవిడ్ పాజిటివిటీ రేటు రెట్టింపు కంటే ఎక్కువ పెరగడం గమనార్హం.

## తుర్కియేను కుదిపేసిన భూకంపం..



### భయంతో జనం పరుగులు


తుర్కియేలో భూకంపం సంభవించింది. రిక్టర్ స్కేలుపై తీవ్రత 5.2గా నమోదైయినట్లు ఆ దేశ ఎమర్జెన్సీ మేనేజ్‌మెంట్ ఏజెన్సీ వెల్లడించింది. ఈ భూకంపం కారణంగా ఇస్తాంబుల్‌లో బలమైన ప్రకంపనలు రాగా, ఇళ్లలో ఉన్న ప్రజలు ఒక్కసారిగా భయందోళనకు గురై.. ప్రాణ భయంతో ప్రజలంతా రోడ్లపైకి పరుగులు పెట్టారు. ఈ క్రమంలో రహదారులపై వెళ్తున్న కార్లు భూకంప తీవ్రతకు ఊగిపోయాయి. ఈ భూకంపం టర్కీలోని సెంట్రల్ అనటోలియా ప్రాంతంలోని కోన్యా ప్రావిన్స్‌ను తాకినట్లు సమాచారం. భూకంపం వల్ల ఎలాంటి ఆస్తి, ప్రాణ నష్టం సంభవించలేదని సమాచారం. భూకంపానికి సంబంధించిన దృశ్యాలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. భూకంపం కారణంగా భయాందోళనలకు గురైన కొందరు భవనాల నుండి దూకడానికి ప్రయత్నించగా.. కొందరు గాయపడినట్లు సమాచారం. వారు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు.

## కాల్పుల విరమణ ఎవరు కోరుకున్నారో అందరికీ తెలుసు: జైశంకర్

ఢిల్లీ: పాక్ ఉగ్రవాదులను భారత్‌కు అప్పగించాల్సిందేనని భారత విదేశాంగశాఖ మంత్రి జైశంకర్ తేల్చి చెప్పారు. కాల్పుల విరమణ ఎవరు కోరుకున్నారో అందరికీ తెలుసునంటూ ఆయన వ్యాఖ్యానించారు. భారత్ కేవలం పీవోకే, టెర్రరిజం గురించి మాత్రమే మాట్లాడుతోంది. సింధూ జలాల నిలిపివేతపై యథాతథ స్థితి కొనసాగుతోంది. ఉగ్రవాదులకు మౌలిక వసతులు కల్పించే వ్యవస్థను రుపుమాపాలి'' అని జైశంకర్ పేర్కొన్నారు. పాకిస్థాన్‌తో చర్చలు ఉగ్రవాదంపై మాత్రమే ఉంటాయని ప్రధాని చాలా స్పష్టంగా చెప్పారని జైశంకర్ గుర్తు చేశారు. ఉగ్రవాదంపై చర్చించడానికి తాము సిద్ధంగా ఉన్నామని జైశంకర్ చెప్పారు. కాగా, ఆపరేషన్ సిందూర్, పాకిస్తాన్‌తో తాజా ఉద్రిక్తతలు, నిఘా వర్గాల హెచ్చరికల నేపథ్యంలో మంత్రులు, సీనియర్ ఉన్నతాధికారుల భద్రతపై కేంద్రం నిశితంగా దృష్టి పెట్టింది. విదేశాంగ మంత్రి ఎస్.జైశంకర్‌కు భద్రతను మరింత కట్టుదిట్టం చేసింది. మంత్రి కాన్వాయ్‌లో




మరో రెండు బుల్లెట్ ప్రూఫ్ వాహనాలను చేరుస్తూ కేంద్ర హోం శాఖ నిర్ణయం తీసుకుంది. ఢిల్లీలోని ఆయన నివాసం చుట్టూ భద్రతను మరింత కట్టుదిట్టం చేశారు. జైశంకర్‌కు భద్రతను 2023లో వై నుంచి జెడ్ కేటగిరీకి పెంచారు. ఇప్పటికే రెండో అత్యున్నత స్థాయి భద్రత. అందులో భాగంగా 33 మందితో కూడిన సీఆర్‌పీఎఫ్ కమాండోల బృందం 24 గంటలూ ఆయనను కంటికి రెప్పలా కాపాడుతూ ఉంటుంది. జెడ్ కేటగిరీలో నేషనల్ సెక్యూరిటీ గార్డ్ (ఎన్ఎస్‌జీ), 4 నుండి ఆరుగురు స్థానిక పోలీసు మంది కమాండోలతో సహా 22 మంది సిబ్బంది, ఒక బుల్లెట్ ప్రూఫ్ వాహనం, ఎస్కార్ట్ వాహనాలుంటాయి. సాధారణంగా ఉన్నత స్థాయి రాజకీయ నాయకులకు, ప్రముఖులకు, బెదిరింపులను ఎదుర్కొంటున్న వారికి ఈ స్థాయి భద్రత అందిస్తారు. కేంద్ర రక్షణ జాబితాలోని వీఐపీ భద్రతా కవర్ జెడ్-ప్లస్ (అడ్వాన్స్‌డ్ సెక్యూరిటీ లైజన్), జెడ్, వై, వై-ప్లస్, ఎక్స్ దాకా ఉంటుంది. ప్రస్తుతం కేంద్ర హోంమంత్రి అమిత్ షా, కాంగ్రెస్ అగ్ర నేతలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ వాద్రాతో సహా దాదాపు 200 మందికి సీఆర్‌పీఎఫ్ వీఐపీ భద్రతా సంరక్షణ ఉంది.



## 'ది హాలీవుడ్ రిపోర్టర్ ఇండియా'పై విజయ్ దేవరకొండ!

తెలుగు సినీ హీరో విజయ్ దేవరకొండ క్రేజ్ ఇప్పుడు హాలీవుడ్ మీడియా దృష్టిని ఆకర్షిస్తోంది. ప్రముఖ పత్రిక 'ది హాలీవుడ్ రిపోర్టర్ ఇండియా' తన తాజా ఎడిషన్ కవర్ పేజీపై విజయ్ దేవరకొండను ప్రచురించింది. "విజయ్ దేవరకొండ: ది మ్యాన్ ఆన్ ఎ మిషన్" అనే ఆకర్షణీయ టైటిల్‌తో విడుదలైన ఈ మ్యాగజైన్ దృష్టిని సొంతం చేసుకుంటోంది. "ఆత్మవిశ్వాసం, ఆకర్షణతో నిండిన విజయ్ దేవరకొండను మేము క్యాప్చర్ చేశాం. తన రాబోయే చిత్రం 'కింగ్డమ్'తో విజయ్ ఒక స్పష్టమైన లక్ష్యంతో ముందుకు సాగుతున్నారు" అని 'ది హాలీవుడ్ రిపోర్టర్ ఇండియా' తమ సోషల్ మీడియా పోస్ట్‌లో పేర్కొంది. విజయ్ దేవరకొండ ప్రస్తుతం తన పాన్-ఇండియా చిత్రం "కింగ్డమ్"తో ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధమవుతున్నారు. ఈ సినిమాను శ్రీకర స్టూడియోస్ సమర్పణలో, సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ మరియు ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ బ్యానర్స్‌పై నాగవంశీ, సాయి సౌజన్య నిర్మిస్తున్నారు. ప్రతిభావంతుడైన దర్శకుడు గౌతమ్ తిన్ననూరి ఈ చిత్రాన్ని స్పై యాక్షన్ థ్రిల్లర్‌గా తెరకెక్కిస్తున్నారు. ఈ సినిమాపై ఇప్పటికే పాన్-ఇండియా స్థాయిలో భారీ అంచనాలు నెలకొన్నాయి. "కింగ్‌డమ్" జూలై 4, 2025న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు సిద్ధమవుతోంది. ఈ చిత్రంలో విజయ్ దేవరకొండతో పాటు భాగ్యశ్రీ బోర్సే, సత్యదేవ్ కీలక పాత్రల్లో నటిస్తున్నారు. అనిరుధ్ రవిచందర్ సంగీతం, గిరీష్ గంగాధరన్ మరియు జోమన్ టీ. జాన్ సినిమాటోగ్రఫీ, నవీన్ నూలి ఎడిటింగ్‌తో ఈ చిత్రం సాంకేతికంగా కూడా ఉన్నతంగా రూపొందుతోంది. 'కింగ్‌డమ్' విడుదల కోసం అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.




## ఆంధ్రాకింగ్ తాలుకా.. టికెట్ ఇవ్వాల్సిందే..

టాలీవుడ్ ఎనర్జిటిక్ స్టార్ రామ్ పోతినేని తన పుట్టినరోజు సందర్భంగా తన కొత్త చిత్రం 'RAPO 22' టైటిల్ గ్లింప్స్‌ను విడుదల చేసి అభిమానుల్లో సందడి రేపారు. 'మిస్ శెట్టి మిస్టర్ పొలిశెట్టి' ఫేమ్ మహేష్ బాబు దర్శకత్వంలో మైత్రీ మూవీ మేకర్స్ బ్యానర్‌పై ఈ చిత్రం రూపొందుతోంది. నేడు (మే 15) రామ్ బర్త్‌డేను పురస్కరించుకుని 'ఆంధ్ర కింగ్ తాలూకా'(Andhra King Taluka) అనే టైటిల్‌ను ఆకర్షణీయమైన గ్లింప్స్ ద్వారా ప్రకటించారు. ఈ గ్లింప్స్ ఒక కిక్కిరిసిన థియేటర్ వెలుపల అభిమానుల కోలాహలంతో ప్రారంభమవుతుంది. అక్కడ 'ఆంధ్ర కింగ్' సూర్య కుమార్ (ఉపేంద్ర) కొత్త సినిమా రిలీజ్ కోసం ఫ్యాన్స్ టికెట్ల కోసం ఎదురుచూస్తుంటారు. ఎమ్మార్వో నుంచి ఎమ్మెల్యే వరకు వీఐపీ రిఫరెన్స్‌లతో టికెట్లు తీసుకోవడంతో విసిగిపోయిన థియేటర్ యజమాని వద్దకు రామ్ సైకిల్‌పై స్టైలిష్ ఎంట్రీ ఇస్తాడు. అభిమానిగా చెప్పగానే యజమాని టికెట్లను అందజేస్తాడు. వాటిని తీసుకున్న రామ్ తోటి అభిమానులతో సంబరాలు చేసుకుంటాడు. అనంతరం సూర్య కుమార్ భారీ కటౌట్‌పై పూల వర్షం కురిపిస్తూ 'ఆంధ్ర కింగ్ తాలూకా' అని అరవడంతో టైటిల్ కార్డ్ పడుతుంది. పీరియాడికల్ లవ్ స్టోరీగా తెరకెక్కుతున్న ఈ చిత్రంలో రామ్ సాగర్ పాత్రలో, భాగ్యశ్రీ బోర్సే మహాలక్ష్మి పాత్రలో నటిస్తున్నారు. కన్నడ స్టార్ ఉపేంద్ర కీలక పాత్రలో కనిపించనున్నారు. రావు రమేష్, మురళీ శర్మ, సత్య, రాహుల్ రామకృష్ణ, వీటీవీ గణేష్ ఇతర ముఖ్య పాత్రల్లో నటిస్తున్నారు. వివేక్‌మెర్విన్ సంగీతం అందిస్తున్న ఈ చిత్రాన్ని నవీన్ యెర్నేని, వై. రవిశంకర్ నిర్మిస్తున్నారు. మరోవైపు, సోషల్ మీడియాలో రామ్ పోతినేనికి పుట్టినరోజు శుభాకాంక్షలు వెల్లువెత్తుతున్నాయి. అభిమానులు #HappyBirthdayRAPO హ్యాష్‌ట్యాగ్‌తో ఈ టైటిల్ గ్లింప్స్‌ను షేర్ చేస్తూ సంబరాలు జరుపుకుంటున్నారు. ఈ చిత్రం సెప్టెంబర్ 2, 2025న విడుదల కానుందని సమాచారం.

## దురుసు ప్రవర్తన.. టాలీవుడ్ హీరోపై కేసు నమోదు!



బంజారాహిల్స్: రాంగ్‌రూట్‌లో కారు నడపడమే కాకుండా ట్రాఫిక్ పోలీసులపై దురుసుగా ప్రవర్తించిన సినీ హీరో బెల్లంకొండ శ్రీనివాస్(Bellamkonda Sai srinivas)పై జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైంది. వివరాల్లోకి వెళితే..జూబ్లీహిల్స్ జర్నలిస్ట్‌కాలనీలో నివసించే బెల్లంకొండ శ్రీనివాస్ మంగళవారం మధ్యాహ్నం కారులో జూబ్లీహిల్స్ రోడ్డునెంబర్-45 వైపు నుంచి జర్నలిస్ట్‌కాలనీ వరకు వచ్చి చౌరస్తాలో రాంగ్‌రూట్‌లో తన ఇంటికి వెళుతుండగా అక్కడ విధుల్లో ఉన్న ట్రాఫిక్ కానిస్టేబుల్ నరేష్ అతడిని అడ్డుకున్నాడు. దీంతో బెల్లంకొండ శ్రీనివాస్ సదరు ట్రాఫిక్ కానిస్టేబుల్‌తో దురుసుగా ప్రవర్తించడమేగా అతడి పైకి దూసుకెళ్లేందుకు ప్రయత్నించాడు. దీంతో కానిస్టేబుల్ భయంతో పక్కకు తొలగిపోవడంతో ప్రమాదం తప్పింది. ఈ సంఘటనను ఓ వాహనదారుడు వీడియో తీసి సోషల్ మీడియాలో పోస్ట్ చేయడంతో ఇది కాస్తా వైరల్ కావడంతో జూబ్లీహిల్స్ పోలీసులు బుధవారం కేసు నమోదు చేశారు. ఆయన మద్యం సేవించి వాహనం నడుపుతున్నాడా? అన్న విషయం తేలాల్చి ఉంది. శ్రీనివాస్‌ను స్టేషన్‌కు పిలిపించి విచారించనున్నారు. జూబ్లీహిల్స్ పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

## ఆనంద్ దేవరకొండ కొత్త సినిమా.. క్లాప్ కొట్టిన రష్మిక!




బేబీ మూవీతో సూపర్ హిట్ కొట్టిన జోడీ ఆనంద్ దేవరకొండ వైష్ణవి చైతన్య. వీరిద్దరి క్రేజీ కాంబో మరోసారి రిపీట్ కానుంది. ఆనంద్, వైష్ణవి మరోసారి లవ్ ఎంటర్‌టైనర్‌తో ప్రేక్షకుల ముందుకు రానున్నారు. తాజాగా కొత్త సినిమాకు సంబంధించిన పూజా కార్యక్రమం గ్రాండ్‌గా జరిగింది. సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌లో ఈ సినిమాను నిర్మిస్తున్నారు. ఇవాళ హైదరాబాద్‌లో నిర్వహించిన పూజా కార్యక్రమానికి నేషనల్ క్రష్ రష్మిక మందన్నా క్లాప్ కొట్టి షూటింగ్ ప్రారంభించారు. దీనికి సంబంధించిన ఫోటోలను నిర్మాణ సంస్థ సోషల్ మీడియాలో పంచుకుంది. ఈ కార్యక్రమంలో రష్మిక మందన్నా క్లాప్ కొట్టగా.. శివాజీ కెమెరా స్విచ్చాన్ చేయగా.. డైరెక్టర్స్ వెంకీ అట్లూరి. కళ్యాణ్ శంకర్ స్క్రిప్ట్ అందించారు. జూన్‌లో రెగ్యులర్ షూటింగ్ ప్రారంభమవుతుందని మేకర్స్ తెలిపారు. ఈ లవ్ స్టోరీకి ఆదిత్య హాసన్ దర్శకత్వం వహిస్తున్నారు. ఈ మూవీకి హేషమ్ అబ్దుల్ వహాబ్ సంగీతం అందిస్తున్నారు. ఈ చిత్రాన్ని శ్రీకర స్టూడియోస్ సమర్పణలో సితార ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌పై నాగ వంశీ, సాయి సౌజన్య నిర్మిస్తున్నారు. త్వరలోనే ఈ సినిమాకు సంబంధించి మరిన్ని వివరాలు ప్రకటించనున్నారు.

# క్రీడా వార్తలు | SPORTS NEWS



## పంజాబ్ జట్టులోకి డేంజరస్ ప్లేయర్ ఎంట్రీ.. ఇక దబిడి దిబిడే?



ఐపీఎల్ 2025 పునఃప్రారంభానికి ముందు పంజాబ్ కింగ్స్‌కు గుడ్ న్యూస్ అందింది. ఆస్ట్రేలియా విధ్వంసకర ఆల్‌రౌండర్ మిచెల్ ఓవెన్ పంజాబ్ జట్టులో బుధవారం చేరాడు. గాయం కారణంగా ఐపీఎల్‌కు దూరమైన ఆరో ఆసీస్ ఆటగాడు మ్యాక్స్‌వెల్ స్థానంలో మిచెల్ ఓవెన్‌ను పంజాబ్ మెనెజ్‌మెంట్ ఎంపిక చేసింది. కానీ ఈ ఏడాది ఐపీఎల్ సీజన్ మధ్యలో ఆగిపోవడంతో ఓవెన్.. పంజాబ్ జట్టుతో చేరడం కాస్త ఆలస్యమైంది. గురువారం(మే 15) నెట్ ప్రాక్టీస్ సెషన్స్‌లో పంజాబ్ హెడ్ కోచ్ రికీ పాంటింగ్.. ఓవెన్‌ను సహచర ఆటగాళ్లకు పరిచయం చేశాడు. ఇందుకు సంబంధించిన వీడియోను పంజాబ్ కింగ్స్ ఎక్స్‌లో షేర్ చేసింది. కాగా ఈ ఆసీస్ క్రికెటర్ ముందుగా పాకిస్తాన్ సూపర్ లీగ్ 2025లో పెషావల్ జల్మి జట్టుకు ప్రాతినిధ్యం వహించాడు. అతడు ఈనెల 9న ఆ జట్టు చివరి గ్రూప్ మ్యాచ్ ఆడాక ఓవెన్ ఐపీఎల్‌లో భాగం కావాల్సి ఉండేది. కానీ పీఎస్ఎల్ కూడా అర్థాంతరంగా వాయిదా పడడంతో చివరి మ్యాచ్ ఆడకుండానే ఓవెన్ భారత్‌కు చేరుకున్నాడు.

**ఎవరీ మిచెల్ ఓవెన్..?**

23 ఏళ్ల మిచెల్ ఓవెన్ లిస్ట్‌ఏ, ఫస్ట్‌క్లాస్ క్రికెట్ రెండింటిలోనూ టాస్మానియాకు ప్రాతినిధ్యం వహిస్తున్నాడు. ఫిబ్రవరి 22, 2021న మార్ష్ వన్‌డే కప్‌తో లిస్ట్‌ఏ క్రికెట్‌లో అడుగుపెట్టిన ఓవెన్.. షెఫీల్డ్ షీల్డ్‌లో సౌత్ ఆస్ట్రేలియాతో జరిగిన మ్యాచ్‌లో అక్టోబర్ 3, 2023న ఫస్ట్‌క్లాస్ అరంగేట్రం చేశాడు. టీ20ల్లో కూడా అతడికి మంచి రికార్డు ఉంది. ఇప్పటివరకు 35 టీ20లు ఆడిన ఓవెన్ 647 పరుగులు చేశాడు. అందులో 452 పరుగులు ఈ ఏడాది బిగ్‌బాష్ సీజన్‌లో చేసినవే కావడం గమనార్హం. బీబీఎల్ 202425 సీజన్‌లో ఓవెన్ 452 పరుగులు చేసి లీడింగ్ రన్‌స్కోరర్‌గా నిలిచాడు. సిడ్నీ థండర్‌తో జరిగిన ఫైనల్లో మ్యాచ్‌లో ఓవెన్ విధ్వసకర సెంచరీతో చెలరేగాడు. కేవలం 39 బంతుల్లోనే ఓవెన్ తన రెండో బీబీఎల్ సెంచరీ మార్క్‌ను ఓవెన్ అందుకున్నాడు. ఓవెన్‌కు పేస్ బౌలింగ్ చేసే సత్తాకూడా ఉంది. అతడు త్వరలోనే ఆస్ట్రేలియా తరపున అరంగేట్రం చేసే ఛాన్స్ ఉంది. ఇక ఈ ఏడాది ఐపీఎల్ 2025 సీజన్ మే 17 నుంచి తిరిగి ప్రారంభం కానుంది.


## ముంబై ఇండియన్స్‌లోకి శ్రీలంక కెప్టెన్..!

ఐపీఎల్ 2025 రీ షెడ్యూల్ కారణంగా దారుణంగా నష్టపోతున్న ఫ్రాంచైజీలలో ముంబై ఇండియన్స్ ఒకటి. భారత్‌పాకిస్తాన్ మధ్య నెలకొన్న ఉద్రిక్తల కారణంగా అర్ధరంతరంగా ఆగిపోయిన ఈ ఏడాది ఐపీఎల్ సీజన్.. తిరిగి మే 17 నుంచి ప్రారంభం కానుంది. అయితే చాలా మంది విదేశీ ఆటగాళ్లు జాతీయ విధుల కారణంగా ఐపీఎల్‌లో మిగిలిన మ్యాచ్‌లకు దూరం కానున్నారు. ఈ క్రమంలో ముంబై ఇండియన్స్ జట్టు స్టార్ ప్లేయర్లు ర్యాన్ రికెల్టన్, కార్బిన్ బాష్, విల్ జాక్స్ సేవలను కోల్పోయే అవకాశముంది. ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్ ఫైనల్‌కు ఎంపిక చేసిన దక్షిణాఫ్రికా జట్టులో బాష్, రికెల్టన్ భాగంగా ఉన్నారు. బాష్, రికెల్టన్ ఒకవేళ ఐపీఎల్‌లో పాల్గోనేందుకు తిరిగి భారత్‌కు వచ్చినా, ప్లే ఆఫ్స్‌కు మాత్రం కచ్చితంగా దూరంగా ఉండనున్నారు. దక్షిణాఫ్రికా క్రికెట్‌తో బీసీసీఐ సంప్రదింపులు జరిపినప్పటికి.. సదరు క్రికెట్ బోర్డు తమ ఆటగాళ్లు లీగ్ పూర్తి అయ్యేంతవరకు ఉండేందుకు అనుమతి ఇవ్వలేదు. మరోవైపు వెస్టిండీస్‌తో త్వరలో జరగబోయే టీ20, వన్డే సిరీస్‌లకు ఎంపిక చేసిన ఇంగ్లండ్ జట్టులో జాక్స్ సభ్యునిగా ఉన్నాడు. అతడు కూడా భారత్‌కు తిరిగి వచ్చినా ప్లే ఆఫ్స్‌కు మాత్రం దూరంగా ఉండనున్నాడు.

**ముంబై జట్టులోకి శ్రీలంక కెప్టెన్..?**

ఈ క్రమంలో ముంబై ఇండియన్స్ యాజమాన్యం శ్రీలంక కెప్టెన్ చరిత్ అసలంకపై కన్నేసినట్లు తెలుస్తోంది. తమ జట్టులోకి తీసుకునేందుకు చరిత్ అసలంకాతో ముంబై చర్చలు జరుపుతున్నట్లు శ్రీలంక వార్తా సంస్థ న్యూస్ వైర్ తమ కథనంలో పేర్కొంది. అసలంకకు టీ20ల్లో అద్భుతమైన రికార్డు ఉంది. అతడికి బ్యాట్‌తో పాటు బంతితో కూడా రాణించే సత్తా ఉంది. అంతర్జాతీయ టీ20ల్లో చరిత్‌కు 5 హాఫ్ సెంచరీలు ఉన్నాయి. ఈ నేపథ్యంలోనే అతడితో ఒప్పందం కుదర్చుకునేందుకు ముంబై ప్రయత్నిస్తున్నట్లు సమాచారం. కాగా ఐపీఎల్ రీ షెడ్యూల్ కారణంగా ఈ సీజన్‌లో ఆటగాళ్ల తాత్కాలిక ప్రత్యామ్నాయాలకు బీసీసీఐ అనుమతి ఇచ్చిన సంగతి తెలిసిందే. ముంబై ఇండియన్స్‌కు ఈ ఏడాది సీజన్‌లో ఇంకా రెండు మ్యాచ్‌లు మిగిలి ఉన్నాయి. ఈ రెండు మ్యాచ్‌ల్లో హార్దిక్ సేన గెలిస్తే నేరుగా ప్లే ఆఫ్స్‌కు అర్హత సాధిస్తోంది.

## ఆసక్తి రేపుతున్న ఢిల్లీ క్యాపిటల్స్ మాజీ ఆటగాడి పోస్ట్



ఐపీఎల్ ఫ్రాంచైజీలు తాత్కాలిక రీప్లేస్‌మెంట్ల కోసం వెతుకుతున్న వేల, టీమిండియా ఆటగాడు, ఢిల్లీ క్యాపిటల్స్ మాజీ ఓపెనర్ పృథ్వీ షా పెట్టిన ఓ పోస్ట్ ఆసక్తి రేపుతోంది. ఈ సీజన్ మెగా వేలంలో అమ్ముడుపోని షా.. "బ్రేక్ కావాలంటూ" ఓ పోస్ట్ పెట్టాడు. ఈ పోస్ట్ చూసిన అభిమానులు షా రీప్లేస్‌మెంట్ ఆటగాడిగా వచ్చేందుకు ఆసక్తి చూపుతున్నాడని కామెంట్లు చేస్తున్నారు. 2018లో అరంగేట్రం చేసిన 25 ఏళ్ల షా.. ఐపీఎల్‌లో డీసెంట్ రికార్డు (79 మ్యాచ్‌ల్లో 147.467 స్ట్రయిక్‌రేట్‌తో 1892 పరుగులు) కలిగి ఉన్నాడు. అయితే వ్యక్తిగత అలవాట్లు, ఫిట్‌నెస్ కోల్పోవడం అతన్ని ఐపీఎల్ పాటు దేశవాలీ క్రికెట్‌కు దూరం చేశాయి. గత సీజన్‌లో ఢిల్లీకి ఆడిన షా.. 8 మ్యాచ్‌ల్లో 163.63 స్ట్రయిక్‌రేట్‌తో 198 పరుగులు చేశాడు. ప్రస్తుత సీజన్‌లో ఢిల్లీ జేక్ ఫ్రేజర్ మెక్‌గుర్క్ సేవలు కోల్పోవడంతో షా ఆ జట్టులో చోటు ఆశిస్తున్నాడు.

ప్రస్తుత తరుణంలో షాకు ఢిల్లీ అవకాశం ఇవ్వకపోయినా ముంబై ఇండియన్స్ ఛాన్స్ ఇవ్వొచ్చన్న టాక్ నడుస్తుంది. ముంబై ఇండియన్స్ యాజమాన్యం ఇంగ్లండ్ ఆటగాడు విల్ జాక్స్ స్థానాన్ని భర్తీ చేసేందుకు దేశీయ బ్యాటర్ కోసం చూస్తుందని సమాచారం. ఒకప్పుడు టీమిండియా భవిష్యత్తుగా కీర్తించబడ్డ పృథ్వీ షా ఇప్పుడు ఐపీఎల్‌లో ఛాన్స్ కోసం వెంపర్లాడటం ఆసక్తికరంగా మారింది. క్రమశిక్షణ లేకపోతే ఎంత టాలెంట్ ఉన్నా ఇలాంటి గతే పడుతుందని జనాలు అంటున్నారు. పృథ్వీ షాలా కావొద్దని ఇప్పుడిప్పుడే షైన్ అవుతున్న యువ ఆటగాళ్లకు సూచిస్తున్నారు.

ఇదిలా ఉంటే, భారత్‌పాకిస్తాన్ మధ్య యుద్ధం కారణంగా వారం రోజులు వాయిదా పడిన ఐపీఎల్ 2025 మే 17 నుంచి పునఃప్రారంభం కానుంది. యుద్ధం నేపథ్యంలో స్వదేశాలకు వెళ్లిపోయిన విదేశీ క్రికెటర్లు జాతీయ జట్ల అవసరాల దృష్ట్యా ఐపీఎల్ తదుపరి లెగ్‌లో పాల్గొనలేకపోతున్నారు.

కొందరు ఇతరత్రా కారణాల చేత ఐపీఎల్‌లో కొనసాగేందుకు విముఖత చూపారు. ఈ నేపథ్యంలో ఐపీఎల్ గవర్నింగ్ బాడీ తిరిగి రాని ఆటగాళ్ల స్థానాలను భర్తీ చేసుకునేందుకు ఫ్రాంచైజీలకు వెసులుబాటు కల్పించింది. ఈ క్రమంలోనే పృథ్వీ షా లాంటి చాలా మంది భారత ఆటగాళ్లు ఛాన్స్‌ల కోసం ఎదురుచూస్తున్నారు.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY KANDI RAMACHANDRA REDDY, printed at SRI MATHA PRINTERS, H.NO.1-1-562/1, GANDHI NAGAR, HYDERABAD. Telangana- 500020, PUBLISHED AT 43/A, MLA Colony, Road No. 12, Banjara Hills, Hyderabad. Telangana- 500034. RNI NO : APTEL/2003/09316. PH NO : 7436939999, Email : mahaapatrika@gmail.com